ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739

# తెలుగోడు

EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 95 | శనివారం 3 జనవరి 2026 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati



2006లో ఫిబ్రవరి 2న అనంతపురం జిల్లా .. బండ్లపల్లిలో ప్రారంభిస్తున్న ఉపాధి హామీ పథకం (దాచిన చిత్రాలు)

# ప్రారంభించిన చోటే... నిరసన .?

- కేంద్రంపై ముప్పేట దాడికి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ ప్రణాళిక..
- ఉపాధిహామీ పథకంలో మహాత్ముడి పేరు తొలగించడంపై సీరియస్..
- మహాత్ముడి పేరును చరిత్రపుటల్లో నుంచి బిజెపి తొలగించే ప్రయత్నం..
- మహాత్మగాంధీ ఉపాధిహామీ ప్రారంభించిన బండ్లపల్లిలో నిరసన సభ..?
- బహిరంగ నిరసన సభ ఏర్పాటుకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి కాంగ్రెస్ పెద్దలను ఆహ్వానించారా..?

**బాబ్‌జాన్, సీనియర్ పాత్రికేయులు..**

కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో కేంద్రప్రభుత్వంపై ముప్పేట దాడికి ప్రణాళికలు రచిస్తోందా..? ఈ నేపథ్యంలోనే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రారంభించిన చోటే నిరసన సభకు ఏర్పాట్లుచేస్తోందా..? అవుననే తెలుస్తోంది.. బిజెపి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ స్థానంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఔర్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు, 2025ను లోక్‌సభలో ప్రవేశపెట్టడంపై జాతీయ స్థాయి పోరాటానికి కాంగ్రెస్ రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుంటోంది. 2006 ఫిబ్రవరి 2వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా, నార్పల మండలం బండ్లపల్లి గ్రామంలో అప్పటి ప్రధాని మన్‌మోహన్‌సింగ్, సోనియాగాంధీ, అప్పటి ఏపీ సిఎం వైయస్ రాజశేఖర్‌రెడ్డిలు కలసి మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించారు. అయితే ప్రస్తుతం బిజెపి మహాత్మాగాంధీ పేరును తొలగించడంతో ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించిన చోటే నిరసన సభ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం (మిగతా 2లో)

## రాజముద్రతో రైతన్నలకు

# కొత్త పాసుపుస్తకాలు



**అట్టహాసంగా ప్రారంభమైన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ..**

**21.86 లక్షల భూహక్కు పత్రాల స్థానంలో రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో కూడిన పుస్తకాలు..**

**నాటి సిఎం జగన్ బొమ్మల పుస్తకాలకు చరమగీతం..**

**అమరావతి (తెలుగోడు), జనవరి 2 :**

కొత్త సంవత్సరంలో ఏపీలో రైతులకు కూటమి ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభించింది. ఊరూరా గ్రామసభలు నిర్వహించి ఆ గ్రామసభల్లో రాజముద్రతో తయారు చేసిన కొత్త పాసు పుస్తకాలను జనవరి 9వ తేదీ వరకు పంపిణీ చేయనున్నారు. గత వైసీపీ హయాంలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో నాటి సీఎం జగన్ బొమ్మలతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణి చేశారు. దీనిపై రైతుల నుంచి అప్పుడు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. అయితే ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి చేస్తామని, రైతులకు భరోసా (మిగతా 2లో)

## తెలుగు రాష్ట్రాలో పట్టాలెక్కనున్న

# వందేభారత్ స్లీపర్



**ఈనెల 18న పట్టాలెక్కనున్న తొలి వందేభారత్ స్లీపర్ ..**

**గువాహటి, కోల్‌కతా మధ్య తొలి స్లీపర్ రైలును ప్రారంభించనున్న ప్రధాని..**

**తెలుగు రాష్ట్రాలకూ 2 వందేభారత్ స్లీపర్ రైళ్లు..**

**సికింద్రాబాద్ నుంచి ఢిల్లీకి, విజయవాడనుంచి అయోధ్య, వారణాసికి..**

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 2 :**

రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 18న వందేభారత్ స్లీపర్ తొలి రైలు పట్టాలెక్కనుంది. గువాహటి–కోల్‌కతా మధ్య తొలి రైలును ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. తొలి విడతలో 15 రైళ్లు ప్రారంభం అవుతున్నాయి. కాగా, ఈ తొలి విడతలో తెలుగు రాష్ట్రాలకు రెండు సర్వీసులు కేటాయించేందుకు రైల్వే బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు రైళ్ల మార్గాలు దాదాపు ఖరాయ్యాయి. ఈ రైళ్లు అందుబాటు లోకి రావటం ద్వారా ప్రయాణీకులకు వెసులుబాటు కలగనుంది.వందేభారత్ స్లీపర్ కోచ్ రైళ్లు ఈ నెల 18న పట్టాలెక్కనున్నాయి. గువాహటి–కోల్‌కతా మధ్య తొలి రైలును ప్రారంభించనున్నారు. తొలి విడతలో 15 వందేభారత్ స్లీపర్ రైళ్లను ప్రారంభించేందుకు నిర్ణయించారు. కాగా, వీటిల్లో తెలుగు రాష్ట్రాలకు రెండు కేటాయించినట్లు సమాచారం. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో అయిదు వందేభారత్ రైళ్లు (మిగతా 2లో)

# 22లక్షల పట్టాదారు పుస్తకాలు

**పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక ..**

**2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పంపిణీ ..**

**పాసుపుస్తకాల పంపణీపై ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో సిఎం సమీక్ష..**

**అమరావతి (తెలుగోడు), జనవరి 2 :**

రాజముద్రతో రాష్ట్ర అన్నదాతలకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నూతన సంవత్సర కానుక అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగానే రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. రీ సర్వే పూర్తన గ్రామాల పరిధిలో 22 లక్షల కొత్త పాసుపుస్తకాల పంపిణీని ప్రారంభించామని పేర్కొన్నారు. జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపణీపై ముఖ్యమంత్రి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో (మిగతా 2లో)



# అరాచకం, విధ్వంసం, మోసం

**పాలన గాలికొదిలేసి చంద్రబాబు, లోకేష్ విదేశీపర్యటనలకు..**

**అధికారికంగానా.. వ్యక్తిగతంగా వెళ్లారా...**

**పర్యటనను రహస్యంగా వుంచాల్సిన అవసరం ఎందుకో..**

**మాజీ మంత్రి కురసాల కన్నబాబు..**

**కాకినాడ (తెలుగోడు), జనవరి 2 :**

అరాచకం, విధ్వంసం, మోసం, వంచన, క్రెడిట్ చోరీతో ప్రజల్ని మభ్యపెడుతున్నారని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి కురసాల కన్నబాబు మండిపడ్డారు. శుక్రవారం కాకినాడలో మీడియా తో మాట్లాడిన కన్నబాబు.. చంద్రబాబు, లోకేష్ పాలన గాలికి వదిలేసి విదేశి పర్యాటనలకు వెళ్ళారని విమర్శించారు. అధికారికంగా వెళ్లారా, వ్యక్తి గతంగా వెళ్ళారో ఎవరికి తెలియదన్నారు. ప్రజల్ని ఎందుకు ఇంత అయోమయానికి గురి చేసి పర్యటనలను రహస్యంగా ఉంచారని ప్రశ్నించారు. వైఎస్ జగన్ గతంలో తన కుమార్తె దగ్గరకు లండన్ వెళ్తే లోకేష్ ఎంతో హేళన చేశారన్నారు. నోరు విప్పితే చంద్రబాబు, లోకేష్ అబద్దాలు, పిట్ట కథలు వల్లిస్తారని ఆరోపించారు.వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయినప్పటి నుండి (మిగతా 2లో)



## మచిలీపట్నం పోర్టు

# ఏడాదిలో పూర్తి

**పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాలి**

**ఎంపి బాలశౌరితో కలసి పర్యటించిన మంత్రి కొల్లు**



**మచిలీపట్నం (తెలుగోడు), జనవరి 2 :**

మచిలీపట్నం పోర్టు ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. పోర్టు కనెక్టివిటీ కోసం రోడ్ల నిర్మాణం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా జిల్లాలో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి, మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. పలు కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. దాదాపు రూ.400 కోట్లతో పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు శ్రీకారం చుట్టాలని అనుకుంటున్నామని తెలిపారు మంత్రి కొల్లు రవీంద్ర. పోర్టు కనెక్టివిటీ రోడ్డుకు ఎక్కడ ఫ్లైఓవర్, అండర్ పాసులు ఉండాలో అధికారులు ప్రణాళికలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. మచిలీపట్నం, విజయవాడ జాతీయ రహదారిని 6 లైన్లుగా విస్తరించాలని తమ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇందుకోసం రూ. 2 వేల కోట్లు ఖర్చవుతాయని వివరించారు. అవుటర్ రింగ్ రోడ్డుకు ప్రతిపాదన చేశామని తెలిపారు. విజయవాడ నుంచి గోశాల వరకు రోడ్డు విస్తరణ చేయాలని ఆలోచన చేస్తున్నామని (మిగతా 2లో)

# స్టీల్ ప్లాంట్‌లో వేధింపులు

**వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులపై వేధింపులు..**

**నిర్దేశించిన ప్రకారం ఉత్పత్తి తీసినా జీతాల్లో కోతలు..**

**నాణ్యమైన కోక్ అందుబాటులో లేక కొన్ని విభాగాల్లో అవస్థలు..**

**రాజ్యాంగానికి విరుద్ధుని కార్మికుల ఆవేదన...**




**విశాఖపట్నం (తెలుగోడు), జనవరి 2 :**

విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేంద్రం ప్లాంట్ తిరిగి నిలబడే విధంగా ఆర్థిక సాయం ప్రకటించింది. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ ఉండదని కూటమి నేతలు తేల్చి చెప్పారు. అయితే, ప్లాంట్ లో నిర్ణయాలుమాత్రం భిన్నంగా ఉన్నాయి. ఉద్యోగుల జీతాల విషయంలో యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయాల పై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా జనవరి 1న వేతనాల విషయంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి.విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులకు కొత్త సంవత్సరం ప్రారంభం రోజున ఆనందం లేకుండా పోయింది. యాజమాన్యం నిర్దేశించిన ప్రకారం 100 శాతం ఉత్పత్తి తీసినా పాత సీఎండీ సక్సేనా ఉద్యోగులకు పూర్తి జీతాలు ఇవ్వకుండా కోత పెట్టారు. అవి కూడా ఒకటో తేదీన ఇవ్వకుండా చేశారు. ఆయన ఎంఐఎల్‌లో డిసెంబరు 31న పదవీ విరమణ చేశారు. అక్కడ వేడుకల కోసం ముందుగానే వెళ్లిపోయారు. నవంబరు నెల మాదిరిగానే డిసెంబరు నెలకు కూడా ఉత్పత్తి ఆధారిత జీతాలే ఇవ్వాలంటూ ఉత్తర్వులు ఇచ్చి వెళ్లిపోయారు. వాస్తవానికి డిసెంబరులో ఉద్యోగులు అనేకసార్లు లక్ష్యానికి మించి ఉత్పత్తి తీశారు. అయితే కొన్ని విభాగాల్లో తగిన వనరులు లేక అందుబాటులో ఉన్నంత మేరకు ఉత్పత్తి సాధించారు. దాంతో ఒక్కో విభాగానికి ఒక్కోలా జీతాలు (మిగతా 2లో)

# బళ్లారిలో రాజకీయ దాడులు

**గాలి జనార్దన్‌రెడ్డి, నారా భరత్‌రెడ్డి వర్గీయుల మధ్య దాడులు, ప్రతి దాడులు..**

**రాళ్లు రువ్వుకున్న ఇరు వర్గాలు, పోలీసులపైనా రాళ్లతో దాడులు..**

**పోలీసుల లాఠీ-చార్జి, గాల్లోకి కాల్పులు, ఒకరు దుర్మరణం..**

**తనపై జరిగిన హత్యాయత్నమని గాలి జనార్ధన్‌రెడ్డి ఆరోపణలు..**

**బ్రూస్‌పేట పోలీస్‌స్టేషన్‌లో 11మందిపై కేసుల నమోదు...**



**బళ్లారి (తెలుగోడు), జనవరి 2 :**

కర్నాటకలోని బళ్లారిలో గ్రూప్ తగాదాలు చోటు చేసుకున్నాయి. హవాంబావి ప్రాంతంలో రెండు రాజకీయ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తింది. బ్యానర్ విషయంలో ఎమ్మెల్యేల వర్గీయుల మధ్య దాడులు, ప్రతిదాడులు చోటు చేసుకున్నాయి. వారిని అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. గాల్లోకి కాల్పులూ జరిపారు. ఈ ఘటనలో ఒకరు దుర్మరణం పాలయ్యారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన అనంతరం బళ్లారిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నెల 3వ తేదీన బళ్లారిలో వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగనుంది. ఈ నేపథ్యంలో నగరం అంతటా బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో బళ్లారిలో నివసిస్తోన్న గంగావతి శాసన సభ్యుడు గాలి జనార్దన రెడ్డి నివాసం సమీపంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి బ్యానర్ ను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించారు ఆయన మద్దతుదారులు. దీన్ని గాలి జనార్ధన్ రెడ్డి వర్గీయులు అడ్డుకున్నారు. ఆ సమయంలో జనార్ధన్ రెడ్డి ఇంట్లో లేరు. నియోజకవర్గం పర్యటనకు వెళ్లారు.దీంతో వివాదం మొదలైంది. గాలివానగా మారింది. హింసాత్మకంగా రూపు దాల్చింది. గాలి జనార్ధన్ రెడ్డి, నారా (మిగతా 2లో)

# ప్రారంభించిన చోటే నిరసన..?

(మొదటి పేజీ (తరువాయి)

సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. 2006 ఫిబ్రవరి 2వ తేదీన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభిస్తే.. మళ్లీ ఫిబ్రవరి 2వ తేదీనే బండ్లపల్లి గ్రామంలో నిరసన సభ ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ కమిటీ సంసిద్ధత వ్యక్తం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఆ పథకం ప్రారంభంలో రాష్ట్ర మంత్రిగా వుండి ప్రధాన భూమిక పోషించిన సీనియర్ నాయకులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి ఈ నిరసన సభ ఏర్పాటు ప్రణాళికను తెలియజేసి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో చర్చించినట్లు తెలిసింది. దీంతో బిజెపి విధానాలపై పోరాడేందుకు ఏపీ కేంద్ర బిందువు కాబోతోండటం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు చేయడానికి నిరసనగా ఫిబ్రవరి 2వ తేదీన అనంతపురం జిల్లాలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహించబోతోంది. ఈ సభకు ఏఐసీసీ అధినేత మల్లికార్జున్ ఖర్గే, మాజీ అధినేత్రి సోనియా గాంధీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరు కానున్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం రద్దు చేయడానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ చేపట్టబోతోన్న మొట్టమొదటి భారీ బహిరంగ సభ ఇదే కావడం, ఏపీలో దీన్ని నిర్వహించబోతోండటం చర్చనీయాంశమైంది. శింగనమల నియోజకవర్గం పరిధిలోని బండ్లపల్లిలో ఈ సభను నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ప్రాథమికంగా నిర్ణయిచుకుంది. దీనికోసం ఆ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి. ఇదివరకే మల్లికార్జున్ ఖర్గేని కలిశారు ఏపీలో బహిరంగ సభ నిర్వహించాలని ఆహ్వానించారు. దీనికి తాజాగా మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ఏపీలో ఈ సభ నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి సూచించినట్లు తెలుస్తోంది. ఉపాధి హామీ పథకం పేరు, చట్టంలో మార్పులు చేయడం పట్ల ఏపీలో తలెత్తిన పరిస్థితులను ఆయనకు వివరించారు. ఏపీలో అధికారంలో ఉన్న కూటమిలో బీజేపీ భాగస్వామిగా ఉండటం, ఈ 19 నెలల కాలంలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడటం వంటి పరిణామాలను వారు ఈ సందరరేగా మల్లికార్జున్ ఖర్గేకు వివరించారు. దీంతో ఈ సభకు హాజరు కావడానికి ఆయన అంగీకరించారు. ఉపాధి హామీ స్థానంలో వికసిత్ భారత్ బిల్లును ప్రవేశపెట్టడం పట్ల కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తోన్న విషయం తెలిసిందే. మొన్నటి శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో నిరసనలు సైతం చేపట్టింది. మహాత్మా గాంధీ పేరును చరిత్ర పుటల్లో నుంచి చెరిపివేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించింది. సంవత్సరంలో 100 రోజుల పాటు గ్రామీణులకు ఖచ్చితంగా ఉపాధిని కల్పించడానికి ఉద్దేశించిన ఈ బిల్లును స్క్రాప్ చేయాలనుకోవడం అవివేకమని మండిపడుతోంది.

# బళ్లారిలో రాజకీయ దాడులు

(మొదటి పేజీ (తరువాయి)



భరత్ రెడ్డి వర్గీయుల మధ్య తలెత్తిన ఈ వివాదం నగరం అంతటా శరవేగంగా పాకింది. ఇతర ప్రాంతాల నుంచీ వారి మద్దతుదారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఘర్షణలకు దిగారు. పరస్పరం దాడులు చేసుకున్నారు. రాళ్లు రువ్వుకున్నారు. సమాచారం అందుకుని ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులపైనా రాళ్లు విసిరారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ ఘటనపై గాలి జనార్దన రెడ్డి మాట్లాడారు. తాను నియోజకవర్గంలో ఉన్నప్పుడు భరత్ రెడ్డి మద్దతుదారులు తన ఇంటి ముందు కుర్చీలు వేసి రాకపోకలకు ఆటంకం కలిగించారని ఆరోపించారు. ఇంటికి రాగానే, భరత్ రెడ్డి మద్దతుదారు సతీష్ రెడ్డికి చెందిన ప్రైవేట్ గన్‌మెన్లు నాలుగైదు రౌండ్ల పాటు కాల్పులు జరిపారని, ఇది తనపై జరిగిన హత్యాయత్నమని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో ఆయన ఖాళీ తూటాను చూపించారు. నారా భరత్ రెడ్డి తనను హత్య చేయడానికి ప్రయత్నించారని జనార్దన రెడ్డి ఆరోపించారు. తాను నియోజకవర్గంలో ఉన్నప్పుడు భరత్ రెడ్డి మద్దతుదారులు తన ఇంటి ముందు కుర్చీలు వేసి రాకపోకలకు ఆటంకం కలిగించారని ఆరోపించారు. ఇంటికి రాగానే, భరత్ రెడ్డి మద్దతుదారు సతీష్ రెడ్డికి చెందిన ప్రైవేట్ గన్‌మెన్లు నాలుగైదు రౌండ్ల పాటు కాల్పులు జరిపారని, ఇది తనపై జరిగిన హత్యాయత్నమని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో ఆయన ఖాళీ తూటాను చూపించారు. నారా భరత్ రెడ్డి తనను హత్య చేయడానికి ప్రయత్నించారని జనార్దన రెడ్డి ఆరోపించారు. ఈ ఆరోపణలను భరత్ రెడ్డి ఖండించారు. జనార్దన రెడ్డి తన లోపాలను కప్పిపుచ్చుకోవడానికి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని భరత్ స్పష్టం చేశారు. ఈ ఘటన అనంతరం అదనపు పోలీసు బలగాలను ముందు జాగ్రత్త చర్యగా మోహరించారు. బళ్లారిలో అదనపు బలగాలను మోహరించారు. ఈ ఘటనలో 11 మందిపై కేసు నమోదు చేశారు. బ్రూస్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఈ కేసులు నమోదయ్యాయి. 11 మంది వ్యక్తులపై ఎఫ్ఐఆర్ పెట్టారు. వాల్మీకి బ్యానర్‌ను చించివేసిన ఆరోపణలు వారిపై ఉన్నాయి. ఈ కేసులో నిందితుల్లో గాలి జనార్దన్ రెడ్డితో పాటు మాజీ మంత్రి శ్రీరాములు, బీజేపీ నేతలు శేఖర్, అలీఖాన్, సోమశేఖర్ రెడ్డి వంటి పలువురు ప్రముఖులు ఉన్నారు. కాగా గురువారమే బాధ్యతలు స్వీకరించిన కొత్త ఎస్పీ పవన్ నెజ్జూర్ ఘటనా స్థలంలోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

# అపోహలకు గురి కావద్దు

## ఆర్వోబి పనులు సకాలంలో పూర్తీ చేయించే బాధ్యత నాది

## కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌రెడ్డి



**గుంటూరు (తెలుగోడు) జనవరి 2 :** శంకర్ విలాస్ ఆర్‌ఓబీ పనులను సకాలంలో పూర్తి చేస్తామని, ఎవరు కూడా అపోహలకు గురి కావద్దని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఆర్‌ఓబీ పనులపై ఎవరూ అపోహలకు గురి కావద్దని అన్నారు. సకాలంలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం గుంటూరు జిల్లాలో పెమ్మసాని పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. శంకర్ విలాస్ ఆర్‌ఓబీని చెప్పిన సమయానికే పూర్తి చేస్తామని క్లారిటీ ఇచ్చారు. 2027 జూలైలోపే ఈ ఆర్‌ఓబీని ప్రారంభిస్తామని చెప్పుకొచ్చారు. జీజీహెచ్ వైపు 11 పిల్లర్లకుగాను 9 పూర్తి అవుతున్నాయని వెల్లడించారు. తాలూకా వైపు 5 ఫిల్లర్లు నిర్మించామని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఒక సైడు పనులు పూర్తి చేసి రెండో వైపు నిర్మాణం చేస్తామని అన్నారు. ఈ పనుల దృష్ట్యా కార్మికుల సంఖ్యను పెంచి పనులు వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా షాపుల యజమానులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. హైలెవెల్ క్రేన్లతో త్వరలో రైల్వేట్రాకుపై ఉన్న బ్రిడ్జిని తొలగిస్తామని అన్నారు. ల్యాండ్ ఎక్విజేషన్ కోసం కార్పొరేషన్ డబ్బు ఖర్చు చేస్తున్నామని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# శ్రీశైలంలో చిరుత సంచారం

## ఓ ఇంటి ముందు తచ్చాడినట్లు సిసి కెమెరాల్లో గుర్తింపు

**శ్రీశైలం (తెలుగోడు), జనవరి 2 :** పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైలంలో చిరుత పులి కలకలం సృష్టించింది. ఓ ఇంటి ప్రాంగణంలోకి చొరబడింది. ఇంటి ఆవరణలో ఆహారం కోసం అటు, ఇటు తిరిగి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సత్యనారాయణ అనే వ్యక్తి పాతాళగంగ మెట్లవైపు రేకుల షెడ్డు ఇల్లు కట్టుకుని జీవిస్తున్నాడు. ఆ ప్రాంతంలో చిరుతపులి తిరుగుతోందని సత్యనారాయణకు తెలిసింది. అప్రమత్తంగా ఉండేందుకు ఇంటి ఆవరణలో సీసీ టీవీ కెమెరాలు పెట్టించాడు. ఈ నేపథ్యంలోనే గురువారం అర్ధరాత్రి ఓ చిరుత సత్యనారాయణ ఇంటి ఆవరణలోకి చొరబడింది. అది ఆహారం కోసం ఇంటి ఆవరణలో కలియతిరిగింది. ఏమీ దొరక్కపోవటంతో అక్కడినుంచి వెళ్లిపోయింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సత్యనారాయణ ఇంటి దగ్గరకు చిరుత రావటం ఇది మొదటి సారి కాదు.. ఇంతకు ముందు ఓ సారి వచ్చింది. కృష్ణానది తీరం కావటంతో చిరుతలు పెద్ద ఎత్తున ఆ ప్రాంతంలో సంచరిస్తున్నాయి. నల్లమల్ల అడవుల్లో ప్రస్తుతం 87 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

# కొత్త పాసుపుస్తకాలు..

(మొదటి పేజీ (తరువాయి)



కల్పిస్తామని ఇప్పటి కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందుకు అనుగుణంగా జనవరి 2 నుంచి పంపిణీకి కావాల్సిన నూతన పుస్తకాలను సిద్ధం చేసింది రెవెన్యూ శాఖ. గతంలో ఇచ్చిన 21.86 లక్షల భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కొత్త పాటు క్యూఆర్ కోడ్ తో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. గత వైసీపీ హయాంలో రీసర్వే చేసినప్పుడు అనేక మంది రైతులకు వెబ్‌ల్యాండ్‌లోని వివరాలు తప్పుగా నమోదయ్యాయి. దీనిపై అప్పుడున్న ఎమ్మెల్యేలు సైతం అధికారులతో తీవ్రస్థాయిలో మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఇది కూడా వైసీపీపై వ్యతిరేకత తెచ్చిపెట్టింది. కూటమ అధికారంలోకి వచ్చిన తర్వాత పాస్ పుస్తకాలలోని వివరాలు, పాత వెబ్ ల్యాండింగ్ వివరాలు సేకరించి రైతుల వద్ద నుంచి కూడా డేటా సేకరించింది. అన్ని సరి చేసుకున్న తర్వాత ఈ కేవైసీ చేసి కొత్త పుస్తకాల జారీకి ఆమోద ముద్ర వేసింది. ఎలాంటి తప్పులు లేని పాస్‌పుస్తకాలు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించింది. కొత్త పాస్ బుక్స్ ను బయోమెట్రిక్ విధానం ద్వారా అందజేస్తున్నారు. దీని ద్వారా ఈ కేవైసీ పూర్తి కాని వారికి సమస్య లేకుండా ఉంటుంది. అదే విధంగా ఎంత మందికి పంపిణీ పూర్తైందనే సరైన లెక్క కూడా ప్రభుత్వం వద్ద ఉంటుంది. పుస్తకాలు అందాయంటూ లబ్ధిదారులతో సంతకాలు తీసుకోవడంతో పాటు ఇది ఒక రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేసి పాత భూహక్కు పత్రాలు(బీహెచ్‌పీ) వెనక్కి తీసుకుంటున్నారు. నూతన పాస్ పుస్తకాలు పంపిణీ సమయంలో కూడా పట్టాదారుని వివరాలు తప్పుగా నమోదైతే వాటిపై తక్షణ చర్యలకు అవకాశం కల్పించింది ప్రభుత్వం. తహశీల్దార్ల లాగిన్ ద్వారా లబ్ధిదారుల ఆధార్, ఇతర వివరాల్ని పరిశీలించి పుస్తకాల్లోని తప్పుల్ని అక్కడికక్కడే సరిదిద్దేలా ఏర్పాట్లు చేశారు. భూమి విస్తీర్ణం తప్పుగా నమోదైనా, చనిపోయిన వారి పేరు తో పాసు పుస్తకాల విడుదలైన వాటిని సరి చేసేలా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# 22లక్షల పట్టాదారుపుస్తకాలు

(మొదటి పేజీ (తరువాయి)

2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ వ్యాప్తంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపణీపై ముఖ్యమంత్రి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రికి రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా మత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఒకరోజు పాల్గొంటానని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నాటి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫొటోలతో భూమి హక్కు పత్రాలను పంపిణీ చేశారని ధ్వజమెత్తారు. నాటి ప్రభుత్వ చర్యలపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. తాము అధికారంలోకి రాగానే రీ సర్వే చేసి తప్పులను సరిదిద్ది కొత్త పాసుపుస్తకాలు ఇస్తామని హామీ ఇచ్చామని ప్రస్తావించారు. ఇవాళ ఏపీ వ్యాప్తంగా ఎమ్మెల్యేలు, మంత్రుల చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేలాది గ్రామాల్లో సంబరంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ మొదలైందని తెలిపారు. జగన్ బొమ్మతో ఉన్న పాసు పుస్తకాల స్థానంలో రాజముద్ర ఉన్న వాటిని పంపిణీ చేస్తోండటంతో ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయని అన్నారు. వివాదాలు లేని స్థలాలను కూడా రీ సర్వే పేరుతో అడ్డదిడ్డంగా చేసి వివాదాస్పదం చేశారని మండిపడ్డారు. భూమే ప్రాణంగా బతికే రైతన్నలకు భూ సమస్యలు లేకుండా చేయడం మన లక్ష్యమని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం అసంబద్ధంగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో ప్రజలకు అభద్రతను దూరం చేశామని తెలిపారు. నేడు పాసుపుస్తకాల పంపిణీ ప్రతి ఇంట్లో కొత్త సంతోషాన్ని తెస్తోందని అన్నారు. పాసుపుస్తకాలపై తమ బొమ్మలకు నాటి పాలకులు రూ.22 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడం మన ప్రథమ కర్తవ్యం కావాలని సూచించారు. అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్దిష్ట సమయాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని ఆదేశించారు. మంత్రులు, జిల్లా కలెక్టర్లు ఈ విషయంలో ఎక్కువగా చొరవ తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# 36వ పుస్తక మహోత్సవం



**విజయవాడ (తెలుగోడు), జనవరి 2 :** విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన 36వ పుస్తక మహోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. బీవీ పట్టాభిరామ్ సాహిత్య వేదికపై ఈ కార్యక్రమాన్ని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, సీపీఐ నేత నారాయణ, సీనియర్ జర్నలిస్ట్ కె.రామచంద్రమూర్తి, మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మాతృభాష పరిరక్షణ బాధ్యత అందరిపైనా ఉందని, పిల్లలను పుస్తకాలు చదివేలా ప్రోత్సహించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ అన్నారు. 'ఇలాంటి పుస్తక మహోత్సవాలను పిల్లలకు చూపించాలి. నేను కూడా చాలా మంది లాగా కాన్వెంట్ స్కూల్లో చదివాను. అప్పట్లో తెలుగులో రాస్తే నన్ను కొట్టేవారు. ఇంగ్లీష్‌లోనే లేఖ రాయమని చెప్పేవారు. అలాగే మా నాన్నకు లేఖ రేశాను.. ఆయన మాత్రం తెలుగులోనే రాయాలని చెప్పేవారు. ఆ తర్వాత తెలుగు భాష నేర్చుకుని రామాయణం, భాగవతం చదివాను. నాకు చిన్ననాటి నుంచి పుస్తకాలంటే అనుబంధం ఉండేది. పుస్తకాలు ప్రాణం పోసుకున్న జీవులు అని బావించేవాడిని. పుస్తకాలు మనల్ని ఎన్నుకుని నన్ను చదవరా! అని పిలుస్తాయి. పుస్తకాలు మనందరి మధ్యలో పెరుగుతాయి.. కొన్ని నవ్విస్తాయి, కొన్ని సీరియస్‌గా ఉంటాయి. జడ్జిమెంట్ డిసైడ్ చేసే సమయంలో రాజ్యాంగంలో ఉన్న అక్షరాలు చూస్తే ఒళ్లు పులకిస్తుంది. స్వేచ్ఛ, సమానత్వం, బంధుత్వం అని ఉంటాయి.. తెలుగు భాషతో మనకు బాంధ్యవ్యం ఏర్పడుతుంది. ఒక్కో పుస్తకం నుంచి ఒక్కో ఐడియా మన మదిలో మెదులుతుంది. విజయవాడలో 36 ఏళ్లుగా క్రమం తప్పకుండా పుస్తక మహోత్సవాలు నిర్వహిస్తున్నారంటే చాలా గొప్ప విషయం అని జస్టిస్ నరసింహ అన్నారు. పుస్తక మహోత్సవ ప్రాంగణానికి వడ్లమూడి విమలాదేవి, ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ రచయిత డాక్టర్ బి.వి.పట్టాభిరామ్, ప్రతిభా వేదికకు ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ నార్లీకర్ పేర్లను ఈ ఏడాది పెట్టారు. ఈ నెల 12వ తేదీ వరకూ బుక్ ఫెయిర్ కొనసాగుతుంది. రోజూ మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 9 గంటల వరకు తెరిచి ఉంటుంది. శని, ఆదివారాల్లో మధ్యాహ్నం ఒంటి గంటకే ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

# వందేభారత్ స్లీపర్

(మొదటి పేజీ (తరువాయి)

కొనసాగుతున్నాయి. అయితే, వందేభారత్ స్లీపర్ కోసం తెలుగు రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరుగుతోంది. వందేభారత స్లీప్ రైళ్లల్లో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణీకు లకు అందుబాటులో ఉంటాయి. మొత్తం 24 వందేభారత్ స్లీపర్ రైళ్ల కోసం ప్రస్తుతం ఆర్డర్లు ఉన్నాయి. ఇక, తెలుగు రాష్ట్రాల నుంచి తొలి వందేభారత్ స్లీపర్ రైలు విజయవాడ నుంచి అయోధ్య, వారణాసి వరకు కేటాయించాలని సూత్ర ప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. విజయవాడ నుంచి వరంగల్ మీదుగా ప్రస్తుతం రెగ్యులర్ రైళ్లు ప్రయాణించే మార్గంలోనే వందే భారత్ స్లీపర్ ను అయోధ్య కు కేటాయించేలా నిర్ణయం ఉంటుందని తెలుస్తోంది. రాత్రి సమయం లోనే ఈ రైలు ఉండేలా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అదే విధంగా సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ కి వందేభారత్ స్లీపర్ రైలు ప్రతిపాదన పైన తుది కసరత్తు జరుగుతోంది. రైల్వే మంత్రికి నేరుగా ఈ రైలు కేటాయింపు కోసం వినతులు వస్తున్నాయి. అదే విధంగా విశాఖ నుంచి తిరుపతి, సికింద్రాబాద్ నుంచి తిరుపతి ప్రతిపాదన పైన కసరత్తు కొనసాగుతోంది. అయితే, దశల వారీగా సర్వీసు లను పెంచుతామని, ముందుగా విజయవాడ నుంచి అయోధ్య, అదే విధంగా సికింద్రాబాద్ నుంచి తిరుపతికి రెండు వందే భారత్ స్లీపర్ రైళ్లను తొలి విడతలో కేటాయించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ మార్గాల్లో రద్దీ, ఆక్యుపెన్సీ,డిమాండ్ పరిగణలోకి తీసుకుంటున్నారు. ప్రస్తుతం తొలి విడత వందేభారత్ స్లీపర్ పట్టాలెక్కించేలా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఒకటి, రెండు రోజుల్లోనే ఈ రైళ్ల పైన అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది.

# అరాచకం, విధ్వంసం

(మొదటి పేజీ (తరువాయి)

అప్పులు చేసేస్తున్నారని టిడిపి వీపరితమైన ప్రచారం చేసిందన్నారు. గత 18 నెలల కాలంలో అత్యధిక అప్పులు కూటమి ప్రభుత్వం చేస్తుందని ఆర్బీఐ చెబుతోందన్నారు. చంద్రబాబు చేసిన అప్పుల సొమ్ములను ఏం చేశారు?, పథకాలు అమలు చేయడం లేదు, ఉద్యోగులకు జీతాలు సకాలంలో ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. దేశ విదేశాలకు పాఠాలు చెబుతాననే చంద్రబాబు ఏపీకి ఎందుకు ఈ పరిస్థితి వచ్చిందని చెప్పలేకపోతున్నాడన్నారు. అమరావతి రైతులు చంద్రబాబు ద్రోహానికి బలైపోయే రోజులు వస్తాయన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో అమరావతి నిర్మాణం కోసం కేంద్రం నుండి ఒక్క గ్రాంట్ తీసుకువచ్చారా?, అమరావతిలో వందల కోట్లతో నీళ్లు తోడుతున్నా రన్నారు. అమరావతి రైతు చనిపోతే చంద్రబాబుకు చీమ కుట్టినట్లు లేకపోవడం శోచనీయమన్నారు. రైతు కూల్ గా మాట్లాడి చనిపోయాడని అబద్దపు ప్రచారం చేస్తున్నారని కురసాల కన్నబాబు మండిపడ్డారు.

# స్టీల్ ప్లాంట్‌లో వేధింపులు

(మొదటి పేజీ (తరువాయి)

ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు. బ్లాస్ట్ ఫర్నేస్ విభాగాల్లో పనిచేసే వారికి 96 శాతం ఇస్తున్నట్లు సమాచారం రోలింగ్ మిల్స్‌లో పనిచేసే వారికి 82 శాతమే ఇవ్వడానికి పత్రాలు తయారుచేశారు.కాగా, నాణ్యమైన కోక్ అందుబాటులో లేక ఆ విభాగంలో పుషింగ్స్ తగ్గిపోతున్నాయి. దాంతో వాయువులు కూడా తక్కువగా వస్తున్నాయి. ఆ మేరకు రోలింగ్ మిల్స్ అన్నింటినీ కాకుండా ఒకసారి నాలుగు, మరోసారి ఐదు చొప్పున నడుపుతున్నారు. దాంతో అక్కడ 100 శాతం ఉత్పత్తి రాలేదు. పనిచేయడానికి ఉద్యోగులు ప్లాంటులోనే పూర్తి సమయం ఉన్నా, వాయువులు లేక వీలు కాలేదు. దానికి లక్ష్యం మేరకు ఉత్పత్తి లేదంటూ వారి జీతాల్లో కోత పెట్టారని ఉద్యోగ సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ విధానం రాజ్యంగబద్ధం కాదని, డిపార్టుమెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ కు (డీపీఈ) ఫిర్యాదు చేశామని, అక్కడి నుంచి వివరణ కోరినా, ఇక్కడి సీఎండీ పదవీ విరమణ చేస్తున్న నేపథ్యంలో వాటిని ఖాతరు చేయకుండా ఉద్యోగుల పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించి, ఉత్పత్తి ఆధారిత జీతాలే మళ్లీ మంజూరుచేశారని వాపోతున్నారు. దీంతో, కొత్తగా వచ్చే సీఎండీ పైనా ఉద్యోగులు భారీ ఆశతో ఉన్నారు. దీంతో.. రానున్న రోజుల్లో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది కీలకంగా మారుతోంది.

# మచిలీపట్నం పోర్టు ఏడాదిలో పూర్తి

(మొదటి పేజీ (తరువాయి)

చెప్పుకొచ్చారు మంత్రి కొల్లు రవీంద్ర. పెడన, గుడివాడ ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో హైవేకు సంబంధించి కొన్ని ప్రతిపాదనలు చెప్పారని ప్రస్తావించారు. కత్తిపూడి, ఒంగోలు జాతీయ రహదారి 350 కిలోమీటర్లు ఉంటుందని వెల్లడించారు. ఈ రహదారికి తీర ప్రాంత గ్రామాలు తాళ్లపాలెం, గిలకలదిండి, కోడూరు ప్రాంతాలను కలపాలని ఎమ్మెల్యేలు చెప్పారని అన్నారు. తీర ప్రాంతాలను కలుపుతూ హైవే నిర్మాణం చేస్తే ఆయా గ్రామాల్లో కూడా అభివృద్ధి జరుగుతుందని మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. పామర్రు నుంచి చల్లపల్లి వరకు ఉన్న రహదారిని పీఎం గతి శక్తి ద్వారా అభివృద్ధి చేస్తామని తెలిపారు. 4 లైన్ల నుంచి 6 లైన్ల రహదారిని అభివృద్ధి చేసే క్రమంలో ఇప్పుడు ఉన్న సమస్యలు పరిష్కారం చేసేలా డీపీఆర్‌లో పెట్టాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారని అన్నారు. కంకిపాడు నుంచి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన చేశామని వెల్లడించారు. ఆయా ప్రాజెక్టులు ఆలస్యం అవుతున్నాయంటే దానికి అనేక కారణాలు ఉన్నాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాలు పరిష్కారం

## ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన కేంద్రం...ఇరు రాష్ట్రాల అధికారులకు కమిటీలో చోటు

**న్యూ ఢిల్లీ (తెలుగోడు), జనవరి 2 :** తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్ద కాలంగా కొనసాగుతున్న నదీజలాల వివాదాలకు ముగింపు పలికే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జల జగడాలను పరిష్కరించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ఒక ఉన్నత స్థాయి కమిటీని నోటిఫై చేస్తూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో పనిచేసే ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల జలవనరుల శాఖకు చెందిన అత్యున్నత స్థాయి అధికారులు సభ్యులుగా ఉండనున్నారు. గత 11 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సహకార సమాఖ్య స్ఫూర్తితో పరిష్కరించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం. ఈ కమిటీ కూర్పును పరిశీలిస్తే, ఇందులో రెండు రాష్ట్రాల నుంచి కీలక ప్రతినిధులకు చోటు కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ మరియు ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ తరపున జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, శాఖ సలహాదారు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఇరిగేషన్) మరియు చీఫ్ ఇంజనీర్లు ప్రాతినిధ్యం వహిస్తారు. వీరితో పాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు, గోదావరి నది యాజమాన్య బోర్డు చైర్మన్లు, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ మరియు అచిఅ చీఫ్ ఇంజనీర్లు కూడా ఈ కమిటీలో భాగస్వామ్యులై సాంకేతిక అంశాలను పర్యవేక్షిస్తారు. ఈ కమిటీ ఏర్పాటుకు బీజం జూలై 2025లో ఢిల్లీలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో పడింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన ఆ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొని తమ అభ్యంతరాలను, వివాదాలను ప్రస్తావించారు. ఆ చర్చల ఫలితంగానే, సమస్యలను సాంకేతికంగా పరిశీలించి పరిష్కార మార్గాలను సూచించేందుకు ఉమ్మడి కమిటీ అవసరమని భావించారు. ఇందుకోసం ఇరు రాష్ట్రాలు తమ ప్రతినిధులను నామినేట్ చేయాలని కోరగా, డిసెంబర్ 2025లో తెలంగాణ ప్రభుత్వం తన నామినేషన్లను పూర్తి చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా ఈ కమిటీని అధికారికంగా నోటిఫై చేసింది. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి గతంలో ఏర్పాటు చేసిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 గడువును కూడా కేంద్రం 2026 జూలై వరకు పొడిగించి, వివాదాల పరిష్కారానికి నిరంతర సహకారాన్ని అందిస్తోంది. ఏపీ పునర్విభజన చట్టం 2014లోని సెక్షన్ 84 ప్రకారం ఏర్పడిన అపెక్స్ కౌన్సిల్ నిర్ణయాల మేరకు, ఇప్పుడు ఏర్పాటైన ఈ నూతన కమిటీ క్షేత్రస్థాయిలో ఉన్న జలవివాదాలను లోతుగా అధ్యయనం చేయనుంది. ఈ కమిటీ రాకతో గోదావరి, కృష్ణా నదీ జలాల వినియోగంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయి, రెండు రాష్ట్రాల



రైతులకు మేలు జరుగుతుందని భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి నదుల నీటి పంపకాలపై తెలుగు రాష్ట్రాల మధ్య సుదీర్ఘకాలంగా వివాదం కొనసాగుతున్నది. ఈ వివాదం పరిష్కారం కోసం మరో ప్రయత్నంగా కేంద్ర జలసంఘం ఒక కమిటీని నియమించింది. కేంద్ర జలసంఘం ఛైర్మన్ నేతృత్వంలోని ఈ కమిటీని వేసింది.ఈ కమిటీని నోట్ఫి÷ చేస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ ఇవాళ ఉత్తర్వులు జారీచేసింది.




రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ . పట్టాదార్ పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రైతులు

# రైతుకు రాజసంగా రాజముద్ర పట్టాదారు పాసుపుస్తకం

## గుండ్లపల్లిలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ.. రాష్ట్రానికి మంత్రి అయినా నియోజకవర్గానికి, జిల్లా అభివృద్ధికి కూలీగా పని చేస్తా.. హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పునకు 3800 కోట్లు ఖర్చు.. సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు.. మంత్రి పయ్యావుల కేశవ్.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్.

**బెళుగుప్ప(తెలుగోడు) జనవరి 2:**

రైతును రాజుగా చూసి రైతుకు సంబంధించిన భూముకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకం అందించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బెళుగుప్ప మండలంలోని గుండ్లపల్లి గ్రామంలోని మంజునాథ కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రీసర్వే పూర్తయిన గుండ్లపల్లి, ఆవులెన్న గ్రామాల రైతులకు రాజముద్రతో కలిగిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కి విచ్చేసిన వారికి ఆర్డీవో వసంత బాబు తహసిల్దార్ అనిల్ కుమార్, మండలం టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్,ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ ఓ.ఆనంద్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందరరేగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ?రాజకీయ ప్రస్థానం, వినయంతోను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం ప్రజల ఆశీస్సులేనని, దానిని ఎప్పటికీ మర్చిపోనని పేర్కొన్నారు. ?రాష్ట్రానికి మంత్రి అయినా, ఈ నియోజకవర్గానికి తాను బిడ్డనేనని, జిల్లాకు ఒక కూలీగా పనిచేస్తానని ఉద్ఘాటించారు. తనకు ఎప్పుడూ అహంకారం రాకూడదని భగవంతుడిని కోరుకుంటానని, ఎందుకంటే అహంకారం పతనానికి మొదటి మెట్టు అని తాను నమ్ముతానని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా ?చంద్రబాబు నాయుడు సహకారంతో కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా ప్రధాన కాలువను వెడల్పు చేశామని తెలిపారు. ?సుమారు 300 నుండి 400 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు పూర్తి చేసి, 3,800 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు క ృతజ్ఞతలు తెలిపారు. ?గతంలో ఉన్న నాయకులు ఐదేళ్లలో కనీసం ఒక మీటర్ కాలువ కూడా తవ్వలేకపోయారని, వారు అసమర్థులని విమర్శించారు. ఉరవకొండ, రాయదుర్గం, కళ్యాణదుర్గం వంటి ప్రాంతాలకు నీటి సమస్య లేకుండా చేశామని చెప్పారు. పెనుగొండ మండలంలో సగం తవ్వి వదిలేసిన కాలువలను ఈ రెండేళ్లలో పూర్తి చేస్తామన్నారు. కోనాపురం పైపులైన్ పనులకు సంబంధించి మనిషి నడిచేంత పరిమాణంలో ఉన్న (6 అడుగుల) పైపులను కిలోమీటరు మేర వేశామని, పంప్ హౌస్, ఎలక్ట్రికల్ లైన్ల పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పట్టించుకోని బూదిగుమ్మ బ్రిడ్జి కోసం 100 కోట్ల రూపాయలు కేటాయించామని, నీటిలో పనులు చేయాల్సి ఉన్నందున ప్రత్యేక నిపుణులతో టెస్టింగ్ చేయిస్తున్నామని చెప్పారు. ?అభివ ృద్ధి పనుల వల్ల భూముల ధరలు పెరిగాయని, తద్వారా ప్రజల ఆస్తుల విలువ పెరిగిందని పేర్కొన్నారు. ?కేవలం డబ్బులు పంచడం కంటే, ప్రజల ఆస్తులకు విలువ పెరిగేలా చేసి సంపద స ృష్టించడమే నిజమైన అభివ ృద్ధి అని పేర్కొన్నారు.

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా కూడా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరగబోతుందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సొంత నియోజకవర్గమైన ఉరవకొండ నియోజకవర్గంలోని గుండ్లపల్లిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి.. ఈ రోజు రైతులందరికీ కూడా దాదాపు 544 మంది రైతులకు వాళ్ళ పట్టాదారు పాసు పుస్తకాల్ని సగర్వంగా ఎవరి భూమి వారి పేరు మీద ఉందో, ఎవరైతే పట్టాదారులు ఉన్నారో వారికి రాజముద్రను వేయించి 'ఇది మీ హక్కు, ఈ భూమి మీదే' అని సర్వే చేసి మీకు ఇచ్చేటటువంటి కార్యక్రమాన్ని ఈరోజు ప్రారంభించడం జరుగుతోందన్నారు. ఈ రోజు అందరికీ ఆమోదయోగ్యమైనటువంటి మీ పట్టాదారు పాసు పుస్తకాన్ని ప్రభుత్వం చేత జారీ చేయబడి మీ అందరికీ కూడా సగర్వంగా 'ఇది మాది, మా భూమి, మా హక్కు, మా పేరుతో ఉంది' అనేటటువంటి ఒక ఆలోచనతో మీరు ముందుకు వెళ్ళాలి అనేటటువంటి ఒక సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నా సరే, అన్ని రాష్ట్రాలతో పాటు ఆంధ్ర రాష్ట్రం కూడా అగ్రగామిగా ఉండాలనేటటువంటి ఆలోచనతో అటు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అదేవిధంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నడుస్తూ ఈ రోజు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నటువంటి పరిస్థితి మనం చూస్తున్నామన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా, దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఇచ్చినటువంటి పెన్షన్ కార్యక్రమాన్ని ఎంతో బ ృహత్తరంగా చేపడుతూ ఇప్పటిదాకా దాదాపు 50 వేల కోట్ల రూపాయలను మన పెన్షన్ రూపంలో ప్రతి ఒక్క వ ృద్ధులకు గానీ, వికలాంగులకు గానీ ఇచ్చామంటే దాన్ని గర్వకారణంగా మనం చెప్పుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎందుకంటే ఏ రాష్ట్రంలో కూడా ఇప్పటికీ కనీసం 1200 రూపాయలు ఇచ్చేటటువంటి కార్యక్రమం లేదని, మనం 4000 రూపాయల నుంచి 15000 రూపాయల దాకా వివిధ రూపాల్లో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టామని, మన రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలను గుర్తు పెట్టుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఉచితంగా మహిళలకి స్త్రీ శక్తి కింద వాళ్ళకి ఉచిత ప్రయాణం ఏర్పాటు చేసిన తర్వాత దాదాపు 1200 కోట్ల రూపాయలు ఈ రోజు మహిళలు ఉచితంగా ప్రయాణం చేసే కోసమే ప్రభుత్వం ఖర్చు పెట్టిందని, అదేవిధంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం తీసుకోవాలి, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఇచ్చేటటువంటి 15 వేల రూపాయల డబ్బుల గురించి, అదేవిధంగా మత్స్యకారులకు ఇచ్చే డబ్బుల గురించి కావచ్చు, మహిళలందరికీ కూడా దీపం-2 పథకం కింద ప్రతి ఒక్కరికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమం, తల్లికి వందనం కార్యక్రమం అమలు, రాష్ట్రంలో ఉన్నటువంటి యువత అందరికీ కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టడం, ఇలా అనేక రకాలుగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందని, దీనిని అందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. వైజాగ్ లో మనందరికీ తెలుసు ఈ రోజు గూగుల్ యొక్క కంపెనీ తీసుకురాబోతున్నామంటే దాని ద్వారా ఈ రోజు దేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్ ని ఒక ప్రముఖ స్థానానికి తీసుకువచ్చేటటువంటి ప్రయత్నం కూడా జరుగుతా ఉందన్నారు. అదేవిధంగా దేశంలో ఉన్నటువంటి ప్రముఖ స్కీమ్స్ ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా మొట్టమొదటిసారిగా మన జిల్లా నుంచి ప్రారంభించే కార్యక్రమాన్ని కూడా మంత్రి పయ్యావుల కేశవ్ తీసుకురాబోతున్నారని తెలియజేసుకుంటున్నానన్నారు.




మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్, రాజముద్ర ఉన్న పాసుపుస్తకాన్ని చూపుతున్న మంత్రి

ఎందుకంటే ఏ పథకం వచ్చినా అనంతపురం జిల్లా ఖచ్చితంగా అందులో పేరు ఉండేటట్టుగా వారు ప్రయత్నం చేస్తున్నారన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ 42 గ్రామాల్లో ఇప్పుడు రీ-సర్వే వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని, ఇప్పటికే పూర్తి అయిన గ్రామాల్లో 64 వేల పట్టాదారు పాసుపుస్తకాలు ప్రింట్ చేసుకొని, దానిలో కరెక్ట్ గా ఉంది అని తెలిసినవన్నీ కూడా రాబోయే ఎనిమిది రోజుల్లో అందరికీ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైతే ఆయా మండలాల్లో రెండు మూడు గ్రామాల్లో రీ-సర్వే జరుగుతున్నాయో రైతులందరూ కూడా రెవెన్యూ సిబ్బందికి సహకారం అందించాలన్నారు. చాలా నిదానంగా సమయం తీసుకొని ప్రతి ఒక్కరికి నోటీసు ఇచ్చి, ఏదైతే అభ్యంతరాలు ఉన్నాయో అవన్నీ తీసుకున్న తర్వాతే దాని మీద ఒక నిర?యం తీసుకొని రీ-సర్వే ముందుకు జరుపుతున్నామన్నారు. రెవెన్యూ సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఏదైనా తప్పులు ఉన్నట్లయితే మీ ఆధ్వర్యంలోనే డిప్యూటీ తహసీల్దార్ ను పెట్టడం జరిగిందని, డిప్యూటీ తహసీల్దార్ ఒక ఆర్డర్ పాస్ చేసుకొని అక్కడికక్కడే ఉన్న విషయాలు తేల్చడం జరుగుతుందని, ఆ కార్యచరణ కూడా రీ-సర్వేలోనే అమలు చేస్తున్నామన్నారు. దయచేసి అన్నీ వాడిన తర్వాత ఖచ్చితంగా మీ దగ్గర ఉన్న భూములు అన్నీ కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీ-సర్వే పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. గుండ్లపల్లి,ఆవులెన్న గ్రామాలకు చెందిన సుమారుగా 1044 పైన పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చామని, ప్రతి ఒక్కరు కూడా ఆ బయోమెట్రిక్ ఆథెంటికేషన్ తో ఈ పట్టాదారు పాసుపుస్తకం తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం అనేది ఖచ్చితంగా ఆ వ్యక్తికే అందచేయాలి కాబట్టి అందరూ బయోమెట్రిక్స్ తో తీసుకోవాలని, దీనికి కూడా ఏదైనా సమస్య ఉన్నట్లయితే పరిష్కారం చేయడానికి సిద్ధంగానే ఉన్నామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గతవారం నుంచి మనం రెవెన్యూ క్లినిక్ కూడా మొదలుపెట్టడం జరిగిందని, ఒకవేళ ఏదైనా అర్జీ వచ్చినట్లయితే పి.జి.ఆర్.ఎస్ పద్ధతిలో, అక్కడికక్కడే విషయం తెలుసుకొని ఆర్డర్ అక్కడికక్కడే పాస్ చేసినట్టు రెవెన్యూ క్లినిక్ కూడా రాబోయే కాలంలో జిల్లాలో నడుపుతామన్నారు. అనంతరం పలువురు రైతులకు మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, తహసీల్దార్ అనిల్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, ఎంపీపీ పెద్దన్న, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరసాపురం ప్రసాద్, జిల్లా నాయకులు తగ్గుపర్తి రాధాక ృష?, మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, వెంకటాద్రిపల్లి సునీల్, అంకంపల్లి తమ్మినేని పవన్, నరేంద్ర చౌదరి, విరుపాపల్లి రాధాక ృష?, మాజీ సర్పంచ్ శివప్ప, రమేష్, దేవప్ప, ఓబులేసు, శివ, శ్రీనివాసులు, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





రైతుల సమావేశంలో మాట్లాడుతున్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్. మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న కళ్యాణదుర్గం ఆర్డీవో వసంత బాబు తహసిల్దార్ అనిల్ కుమార్ నాయకులు

## తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా

**బెళుగుప్ప(తెలుగోడు )జనవరి 2:**

బెళుగుప్ప మండలం పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో రైతులకు రాజముద్రతో కలిగిన రైతు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడానికి విచ్చేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, మండల టీడీపీ నాయకులతో కలిసి తెలుగోడు దినపత్రిక -2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజలకు ఎంతో విలువైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో తెలుగోడు దినపత్రిక రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో పాటు ఎంపీపీ పెద్దన్న, జిల్లా నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు ప్రసాద్, మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప,మాజీ సర్పంచ్ వన్నూరు స్వామి, ఇతర నాయకులు పాల్గొన్నారు



గుండ్లపల్లి లో తెలుగోడు దినపత్రిక 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, మండల నాయకులు.

## పట్టపగలు 20 వేల నగదు చోరీ

**గుత్తి(తెలుగోడు), జనవరి 2 :**



శ్రీనివాసులు

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని మండల సత్రం సమీపంలో శుక్రవారం 20వేల రూపాయల నగదు చోరీ జరిగింది. చట్నేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు సొంత పని నిమిత్తం వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయానికి వెళ్ళాడు. అక్కడ పని జరగకపోవడంతో తన ద్విచక్ర వాహనానికి పంచర్ చేయించుకోవడానికి షాపుకు వెళ్ళాడు. తన ద్విచక్ర వాహనం సైడ్ బ్యాగ్‌లో 20 వేల రూపాయలు నగదు భద్రపరిచి మోటార్ సైకిల్ పంచర్ వేయించుకోవడానికి అక్కడ కూర్చున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ బ్యాగులో భద్రపరిచిన నగదు, పట్టాదారు పాసుపుస్తకం , పదవ తరగతి మార్కుల కార్డు, ఇతర డాక్యుమెంట్లు ఎత్తుకెళ్లినట్లు బాధితులు శ్రీనివాసులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనపై గుత్తి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.






కానిస్టేబుల్ విష్ణుభగవాన్ సేకరించిన పురాతన నాణేలు

## ప్రపంచ తెలుగు మహాసభలకు కానిస్టేబుల్ విష్ణుభగవాన్‌కు ఆహ్వానం

### పురాతన నాణేలు సేకరిస్తూ తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటుతున్న విష్ణు..

**యాడికి(తెలుగోడు) జనవరి 2 :**

యాడికి మండలంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న విష్ణుభగవాన్‌కు మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు ఆహ్వానం అందినట్లు ఉన్నతాధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని, వైభవాన్ని ఘనంగా చాటుతూ విద్యార్థులకు ప్రజలకు అందరికీ అవగాహన పరుస్తూ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్న విష? భగవాన్ సేవలను గుర్తించిన నిర్వాహకులు విష్ణుభగవాన్‌ను ఈ సభలకు



ఆహ్వానించారు. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరులో 3వ ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించనున్నారు. తొలి తెలుగు శాసనాన్ని క్రీ.శ. 575లో రేనాటి చోళ రాజు ధనుంజయ ఎరికల్ ముత్తురాజు వేయించినాడని , ఈ శాసనం కడప జిల్లాలోని కలమళ్ల గ్రామంలో లభ్యమైనట్లు విష్ణుభగవాన్ తెలిపారు. జనవరి 3, 4, 5వ తేదీల్లో గుంటూరులో నిర్వహిస్తున్న మహాసభల్లో పురాతన నాణేల ప్రదర్శన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.






కానిస్టేబుల్ విష్ణుభగవాన్ సేకరించిన పురాతన నాణేలు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాడికి(తెలుగోడు), జనవరి 2 :**

తాడిపత్రి మండలం తేరన్నపల్లి వద్ద ఉన్న 220 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో అధికారులు పేర్కొన్నారు. శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు తాడిపత్రి టౌన్, రూరల్, యాడికి మండలానికి సరఫరా ఉండదన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం పట్ల ప్రజలు వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

## కౌన్సిలర్ భర్త శ్రీనివాసులు మృతి

**గుత్తి(తెలుగోడు), జనవరి 2 :**

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డుకు చెందిన వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ కృపా సుజాత భర్త రిటైర్డ్ రైల్వే ఉద్యోగి శ్రీనివాసులు శుక్రవారం మ ృతి చెందాడు. శ్రీనివాసులు రైల్వే ఉద్యోగిగా గుత్తి గుంతకల్లు ప్రాంతాల్లో సుపరిచితుడు. ఆయన ఉద్యోగం నిర్వహించే సమయంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుడుగా, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘంలో నాయకుడుగా కొనసాగుతూ పలువురికి సేవలు అందించాడు. గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన శు క్రవారం మృతి చెందాడు. సీనయ్యగా గుర్తింపు తెచ్చుకున్న శ్రీనివాసులు మ ృతికి గుత్తి పట్టడానికి చెందిన మున్సిపల్ చైర్పర్సన్ వన్నూరు బి, సీనియర్ నాయకులతో పాటు పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని సందర్శించి కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



శ్రీనివాసులు


ప్రమాదంలో గాయపడిన ఈశ్వరయ్య

## ఆటోను ఢీ కొన్న ఐచర్

ఇద్దరికి తీవ్రగాయాలు

**బత్తలపల్లి(తెలుగోడు), జనవరి 2 :**
అనంతపురం కదిరి జాతీయ రహదారిపై మండల కేంద్రమైన బత్తలపల్లి బైపాస్ లోని వైజంక్షన్ వద్ద శుక్రవారం ఆటోను ఐచర్ వాహనం ఢీ కొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన సమాచారం మేరకు అనంతపురం నుంచి కదిరి వెలుతున్న ఐచర్ వాహనం అనంతసాగరం నుంచి బత్తలపల్లికి వస్తున్న ఆటోను ఐచర్ వాహనం ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సాకే ఈశ్వరయ్య, పోతలయ్యలు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో ఆటో డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. వారిలో ఈశ్వరయ్య కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయి. సమాచారం అందుకున్న బత్తలపల్లి పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈశ్వరయ్య భార్య మారుతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## బొగ్గుల మేస్త్రీని బెదిరించిన నలుగురి అరెస్టు

**బత్తలపల్లి, జనవరి 2:**
ముళ్ళకంపల బొగ్గుల వ్యాపారం చేసుకుంటున్న మేస్త్రీని బెదిరించి, నిర్బంధించిన ఘటనలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్ర కు చెందిన సహాబ్రోలు పరశురాం రాథోడ్, వేల్పుమడుగు వాగు సమీపంలో కూలీలతో బొగ్గులు తయారు చేయించి లారీలో తరలిస్తున్నారు. ఈ క్రమంలో వేల్పుమడుగు కు చెందిన నాగార్జున రెడ్డి, బత్తలపల్లికి చెందిన అప్ప స్వామి, నల్లబోయినపల్లికి చెందిన కౌశిక్, ముస్తూరుకు చెందిన బోయ సాంబ మేస్త్రీని అడ్డుకున్నారు. ఇక్కడ వ్యాపారం చేయాలంటే డబ్బులు ఇవ్వాలని లేదంటే లారీ కదలనివ్వమని బెదిరించారు. అంతటితో ఆగకుండా మేస్త్రీని అప్ప స్వామి ఇంటికి తీసుకువెళ్లి అర్ధరాత్రి వరకు నిర్బంధించారని తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులను నలుగురిని శుక్రవారం అరెస్టు చేసి ధర్మవరం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

## ఎస్‌టియూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**రోళ్ల(తెలుగోడు) జనవరి 2:**
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎం ఇ ఓ శ్రీధర్ ఆధ్వర్యంలో ఎస్ టి యూ నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఎం ఇ ఓ శ్రీధర్ మట్టాడుతూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో సంఘాల ప్రాధాన్యత ఉపాధ్యాయ సంఘాల సంఘటితం యొక్క ఆవశ్యకత గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి ఆనంద్ కుమార్, జిల్లా నాయకులు తిప్పేస్వామి, మండల అధ్యక్షులు హరికుమార్, మండల ఆర్థిక కార్యదర్శి నాగేంద్రప్ప, ప్రధానోపాధ్యాయులు రవికృష్ణ, షణ్ముఖం ఉపాధ్యాయులు యంజారప్ప, మహాదేవప్ప, రెడ్డెప్ప, శ్రీనివాస రెడ్డి తస్నీమ్, వనజ, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌టియూ క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఎంఇఓ శ్రీధర్ ..

**రోళ్ల(తెలుగోడు), జనవరి 2:**
మండలంలోని రత్నగిరి ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ వంద రోజుల ప్రణాళిక లో భాగంగా 10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించారు. 42 మంది విద్యార్థులకు గాను 24 మంది విద్యార్థులు హాజరైనారు. గైర్హాజరైన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పకుండా అందరూ విద్యార్థులు హాజరయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు .విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి మార్కులు సాధించి ఉత్తీర?త వంద శాతం సాధించేలా క ృషి చేయాలన్నారు.



స్టడీ హవర్స్‌ను పరిశీలిస్తున్న ఎం ఇ ఓ శ్రీధర్

# రీ - సర్వేతో భూ వివాదాలకు ముగింపు

### రైతు కేంద్రిత పాలనకు బాటలు..
### జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ...

**ముదిగుబ్బ(తెలుగోడు) జనవరి 2:**
రైతులకు భూ హక్కులపై పూర్తి భరోసా కల్పించడమే లక్ష్యంగా జిల్లా రెవెన్యూ యంత్రాంగాన్ని మరింత చురుకుగా మార్చేందుకు జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ రంగంలోకి దిగారు. గురువారం ముదిగుబ్బ తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన రెవెన్యూ శాఖ పనితీరును క్షుణ?ంగా సమీక్షిస్తూ అధికారులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలని స్పష్టం చేశారు. భూ సంబంధిత ప్రతి సేవ వేగంగా, పారదర్శకంగా, నిబంధనల ప్రకారం రైతులకు అందాల్సిందేనని స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఫైళ్ల కదలికలో ఆలస్యం, ప్రజా ఫిర్యాదుల పెండింగ్‌కు ఇక చోటు లేదని అధికారులకు తేల్చిచెప్పారు.


ముదిగుబ్బ తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**మార్తాడులో గ్రామసభ - రైతుల చేతికి హక్కుల పత్రాలు**
ఈ పర్యటనలో భాగంగా రీ-సర్వే పూర్తైన మార్తాడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ధర్మవరం ఆర్డీవో మహేష్ పర్యవేక్షించి రైతులతో మాట్లాడారు. గ్రామ సర్పంచ్ కుల్లాయి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను సంయుక్త కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ నారాయణస్వామి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాస్‌పుస్తకాలు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామసభలో భూ రికార్డుల నవీకరణ, రీ-సర్వే అమలు, మ్యుటేషన్, వారసత్వ దరఖాస్తులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై రైతులతో ప్రత్యక్షంగా చర్చించారు. భూ వివాదాలకు తావు లేకుండా ప్రతి దరఖాస్తును కాలపరిమితిలో పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు.

**రెవెన్యూ క్లినిక్ ఫిర్యాదులపై కఠిన ఆదేశాలు**
ఇటీవల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌లో స్వీకరించిన ఫిర్యాదుల పురోగతిపై సంయుక్త కలెక్టర్ ప్రత్యేకంగా ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను ఇక ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

**"రీ-సర్వేతో రైతుకు భరోసా"**
ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ "రీ%--%సర్వే ద్వారా భూముల సరిహద్దులు, విస్తీరా?లపై స్పష్టత వస్తుంది. రైతులకు ఖచ్చితమైన, నమ్మదగిన భూ రికార్డులు అందుతాయి. భవిష్యత్తులో భూ వివాదాలకు ఆస్కారం లేకుండా రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నారాయణ స్వామి, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ గంగన్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర రెడ్డి, మండల సర్వేయర్ సుశాంతి, సిబ్బంది, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మర్తాడు గ్రామసభలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ .
రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందిస్తున్న జేసి మౌర్య, సర్పంచ్ కుల్లాయి రెడ్డి

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

**అగళి(తెలుగోడు) జనవరి 2:**
మండలం పరిధిలోని ఇనగలూరు గ్రామంలో శుక్రవారం స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మడకశిర శాసనసభ్యులు ఎం యస్ రాజు,మాజీ శాసన మండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందరరేగా నాయకులుమాట్లాడుతూ చంద్రబాబు గతంలో మడకశిర పర్యటనలో భాగంగా మడకశిర ప్రాంత ప్రజల కష్టాలను గమనించి ఆనాడు మడకశిరకు రెవెన్యూ డివిజన్ మంజూరు చేస్తానని ఇచ్చిన మాటకు కట్టుబడి మడకశిరకు రెవిన్యూ డివిజన్ మంజూరు చేసి గత రెండు రోజుల క్రితం ప్రారంభించిన నేపథ్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు కుమారస్వామి,మాజీ ఎంపీపీ నరసింహప్ప, ఇనగలూరు చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ నరసింహప్ప, మండల బీసీ సెల్ అధ్యక్షులు బి.నందకుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, రంగనాథ్, కుమార్,శివలింగప్ప, రంగనాథప్ప, శివానందప్ప, పంచాయతీ తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు పంచాయతీ మహిళలు పాల్గొన్నారు


ఇనగలూరులో చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

# విద్యార్థులు ఐక్యూపై అవగాహన కలిగిఉండాలి

### రాజయోగి భాస్కర్ నాయుడు..

**తనకల్లు(తెలుగోడు), జనవరి 2:**
ప్రతి విద్యార్థి గాలి, నీరు, అన్నం అనే బ్రహ్మ పదార్థాలను సేవిస్తున్నారని వాటి ద్వారా లభించే శక్తిని ఏ లక్ష్యానికి వినియోగిస్తున్నామనే విషయంపై అవగాహన కలిగి ఉండాలని ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఎన్డీటీ అధ్యక్షులు రాజయోగి భాస్కర్ నాయుడు అన్నారు. తనకల్లు మండల కేంద్రంలోని కేజీబీవీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఎన్డీటీ అధ్యక్షులు రాజయోగి భాస్కర్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి రోజుకు 24 గంటలే ఉంటాయని ఆ సమయాన్ని ప్రతి ఒక్కరూ వేర్వేరు విధాలుగా వినియోగిస్తున్నారని తెలిపారు.



కేజీబీవీ కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఎన్డీటీ అధ్యక్షులు రాజయోగి భాస్కర్ నాయుడు


సమావేశంలో మాట్లాడుతున్న ఎన్‌హెచ్‌ఆర్‌సి, ఎన్డీటీ అధ్యక్షులు రాజయోగి భాస్కర్ నాయుడు

విద్యార్థులు తమ శక్తిని జ్ఞానాన్ని అనవసరమైన విషయాలపై ఖర్చు చేసి విలువైన కాలాన్ని వ ృథా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గుర్తించి ప్రాణాయామం, ధ్యానం, ఆసనం, సరైన ఆహారం ద్వారా లభించిన శక్తిని చదువుపై మాత్రమే కేంద్రీకరిస్తే అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని, దానికి అవసరమైన మార్గాన్ని వివరించారు.
అలాగే మనం తీసుకునే గాలి, నీరు, ఆహారం అన్నీ ప్రక ృతి వలననే లభిస్తున్నాయని, కనుక ప్రక ృతిని పెంచడం, పోషించడం, రక్షించడం మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. విద్యార్థులు వ్యసనాల వైపు ద ృష్టి మళ్లించి విలువైన కాలాన్ని వ ృథా చేయకూడదని హితవు పలికారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ షేక్షావలి, పీఈటీ రాధా, విజయలక్ష్మి, కల్పనా, విద్యార్థినిలు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# వందేళ్ల తర్వాత రీ-సర్వేతో రైతులకు స్పష్టమైన భూ హక్కులు

### మర్తాడులో భూ పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ..

**ముదిగుబ్బ, డిసెంబర్ 2:**
ముదిగుబ్బ మండలంలో రీ-సర్వే పూర్తి అయిన గ్రామాల్లో రైతులకు స్పష్టమైన భూ హక్కులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామసభల ద్వారా నూతన పట్టాదారు పాస్‌బుక్కుల పంపిణీ చేపడుతోంది. ఇందులో భాగంగా గురువారం మర్తాడు గ్రామపంచాయతీలో "ఆంధ్రప్రదేశ్ రీ%--%సర్వే ప్రాజెక్ట్" కింద రాష్ట్ర రాజముద్రతో కూడిన నూతన రైతు పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ తహసిల్దార్ నారాయణస్వామి, మండల సర్వేయర్ సుశాంతి, రీ-సర్వే డిప్యూటీ తహసిల్దార్ గంగన్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామసభలో పాల్గొన్న ముదిగుబ్బ మండల టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన అసంబద్ధ రీ%--%సర్వే కారణంగా పలు తప్పిదాలు చోటుచేసుకున్నాయని, భూమికి సంబంధం లేని వ్యక్తుల ఫోటోలతో ముద్రించబడిన పాస్‌బుక్కులు రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగించాయని అన్నారు. వాటన్నింటిని సరిదిద్దుతూ, రాజకీయాలకు అతీతంగా కూటమి ప్రభుత్వం రైతుల హక్కులను కాపాడేలా నూతన ఈ%--%పట్టాదారు పాస్‌బుక్కులను అందజేస్తోందని తెలిపారు.
ప్రస్తుతం పంపిణీ చేస్తున్న పాస్‌బుక్కుల్లో రాష్ట్ర రాజముద్రతో పాటు, ఆ పొలానికి సంబంధించిన ఖచ్చితమైన సరిహద్దుల స్కెచ్, రైతుల సమగ్ర వివరాలు, క్యూఆర్ కోడ్ వంటి ఆధునిక సాంకేతిక సమాచారం పొందుపరిచినట్లు వివరించారు. దీని ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా ఖచ్చితమైన భూ రికార్డులు రైతులకు అందుతాయని పేర్కొన్నారు. ఈ రీ-సర్వే ప్రక్రియలో లేదా పట్టాదారు పాస్‌బుక్ ముద్రణలో ఏవైనా వివరాల పొరపాట్లు ఉంటే వెంటనే రెవెన్యూ సిబ్బంది ద ృష్టికి తీసుకురావాలని రైతులను అధికారులు సూచించారు. సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, రెవెన్యూ మరియు సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసిల్దార్ నారాయణస్వామి, తుమ్మల మనోహర్


చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప ..

**గుడిబండ(తెలుగోడు) జనవరి 2:**
ప్రజా సంక్షేమ కోసమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఉన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమని సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప తెదేపా మండల ప్రధాన కార్యదర్శి డి శ్రీనాథ్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎన్ మంజునాథ, మైనార్టీ నాయకుడు ఏ షబ్బీర్ లు పేర్కొన్నారు. మండలంలోని ఆయా సచివాలయ కేంద్రంలో శుక్రవారం మడకశిర ను డివిజన్ గా ప్రభుత్వం ప్రకటించడంతో నాయకులు అధికారులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన మడకశిర ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చి ప్రజలకు ఆర్డీవో కేంద్రంగా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో మన ప్రాంత ప్రజలకు ఎంతో అనుకూలమన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం దశలవారీగా అమలు చేసి ప్రజల సంక్షేమం కోసం నిరంతరంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయ కేంద్రంలోని నాయకులు అధికారులు పాల్గొన్నారు.


చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మండల యూత్ ప్రెసిడెంట్ గోవిందరాజు, నాయకులు

## మడకశిరకు రెవిన్యూ డివిజన్ మంజూరు పట్ల హర్షం

చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం.

**అగళి(తెలుగోడు) జనవరి 2:**
మడకశిరను రెవెన్యూ డివిజన్ చేస్తామని చెప్పిన మాట ప్రకారం మంజూరు చేయడం పట్ల అగళి మండల యూత్ ప్రెసిడెంట్ హెచ్ గోవిందరాజు ఆధ్వర్యాన నరసంబూది గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసారు. అదేవిధంగా విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు, ప్రధానంగా మడకశిర డివిజన్ సాధించదానికి క ృషి చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేసారు. నరసంబూది పంచాయితి సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జెడ్పిటిసి ఉమేష్,మాజీ మండల్ ప్రధాన కార్యదర్శి జయప్ప, పంచాయితీ అధ్యక్షులు దాసప్ప,సీనియర్ నాయకులు క ృష?ప్ప, మాజీ కోఆప్షన్ మెంబర్ రంగప్ప, మండల యూత్ ప్రెసిడెంట్ గోవింద్ రాజ్, సీతారామప్ప, సీనప్ప, ఎల్ ఆర్ మంజునాథ, ఓదారంగప్ప,సిద్ధప్ప, శివన్న,మారుతి,మోహన్, రాజేష్ సోమన్న, కిటప్ప, మంజునాథ్,రంగ, గ్యారగొండనపల్లి దాసప్ప, రామనపల్లి పంచాయతీ కమిటీ అధ్యక్షులు శివన్న, తదితర నాయకులు,వీఆర్వో సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన ఎంఇఓ శ్రీధర్

**రోళ్ల(తెలుగోడు)జనవరి 2:**
రోళ్ళ మండలంలోని ఏపీ ఆర్ ఎస్ గురుకుల అంబేద్కర్ పాఠశాలను మండల అకాడమిక్ ఫోరం కమిటీ(ఎం ఎ ఎఫ్ )సందర్శించారు. ఈ సందరరేగా పాఠశాలలో ఐదు నుంచి పది తరగతుల వరకు విద్యార్థులకు ఇప్పటివరకు జరిగిన సిలబస్ అసెస్మెంట్ బుక్స్ ను పరిశీలించడం జరిగింది అలాగే మార్కుల నమోదు రిజిస్టర్ ను తనిఖీ చేసారు. విద్యార్థుల హెూలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. అదేవిధంగా బోధన పద్ధతులను బోధన విధానాలను పరిశీలించారు మెరుగైన అర్థవంతమైన బోధనకు బోధనా పద్ధతులను వినియోగించాలని సరైన బోధనోపకరణాలను ఉపయోగించాలని సలహాలు సూచనలు ఇచ్చారు. మండల అకాడమిక్ ఫోరం కమిటీ భవిష్యత్తులో మండలంలోని అన్ని పాఠశాలల్లో వారానికి రెండుసార్లు ప్రాథమిక ఉన్నత పాఠశాలలను సందర్శించి తనిఖీలు చేయనుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఓ జయలక్ష్మి,మండల విద్యాశాఖ అధికారి ఎస్ ఎన్ శ్రీధర్ అంబేద్కర్ గురుకుల ప్రిన్సిపల్ మైలారప్ప కాంప్లెక్స్ చైర్మన్ రామచంద్ర లతా హరినాథ్ రెడ్డి సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎం ఇ ఓ శ్రీధర్, డి సి ఓ విజయలక్ష్మి

## ఈనాటి తెలుగోడు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

తహసిల్దార్ టి సుబ్బారావు, ఆర్ఐ చంద్రశేఖర రావు

**అగళి(తెలుగోడు) జనవరి 2:**
మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆర్ఐ చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ సుబ్బారావు ఈనాటి తెలుగోడు దినపత్రిక 2026 నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనాటి తెలుగోడు దినపత్రిక యాజమాన్యానికి ఈనాటి దినపత్రిక సంస్థలో పనిచేస్తున్న విలేకరులకు 2026 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమాజానికి వారధిలా పనిచేస్తూ అనతి కాలంలోనే రెండు తెలుగు రాష్ట్రాలలో మంచి గుర్తింపు తెచ్చుకుందని, తెలుగోడు దిన పత్రిక. భవిష్యత్తులో ప్రజల ఆదరాభిమానాలు పొంది మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ గురన్న, వీఆర్వోలు సూర్య ప్రకాష్, నరసింహమూర్తి, దొడ్డేగౌడ్,లక్ష్మీదేవి, వరలక్ష్మి, చంద్రమౌళి, కార్యాలయం సబార్డినేటర్ రాజు, తహసిల్దార్ కార్ డ్రైవర్ అటెండర్ గోవిందప్ప, విఆర్ఏలు మంజునాథ్, చంద్రమ్మ పాల్గొన్నారు


తెలుగోడు దినపత్రిక క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న తాసిల్దార్ సుబ్బారావు, సిబ్బంది



చిన్నకడబూరులో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత గోనుమాను నరసన్న, ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు. బసలదొడ్డిలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం. జాలవాడిలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న

## అట్టహాసంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

**పెద్దకడబూరు(తెలుగోడు), జనవరి 2 :**
ముఖ్యమంత్రి చంద్రబాబు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతన్నలకు అందజేసి వారి గౌరవాన్ని పెంచారని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. పెద్దకడబూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తహసీల్దార్ గీతా ప్రియదర్శిని ఆధ్వర్యంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయింది. పెద్దకడబూరులో టీడీపీ రైతు విభాగం



కంబదహాల్ లో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# రాజముద్రతో రైతన్నల గౌరవం పెంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు

రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, బసలదొడ్డిలో టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. చిన్నకడబూరులో ఆర్టీఎస్ తాలూకా కన్వీనర్ దశరథ రాముడు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ గోనుమాను నరసన్న, కోసిగి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కలుగొట్ల లక్ష్మన్న, కల్లుకుంటలో టీడీపీ నాయకులు తాయన్న, నరసప్ప, జాలవాడిలో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ముక్కన్న, కంబళదిన్నెలో టీడీపీ నాయకులు నాగేంద్ర రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే హెచ్ మురవణిలో సాగునీటి సంఘం అధ్యక్షులు సత్యన్న గౌడ్, టీడీపీ గ్రామ అధ్యక్షులు బోయ సొంటెన్న, టీడీపీ నాయకులు దుమ్మల శివ, రామలింగ, జనార్ధన్, పీకలబెట్టలో టీడీపీ నాయకులు తోవి ఈరన్న, హనుమంతు, వైసీపీ నాయకులు మూలింటి మూకిరెడ్డి, కంబదహాల్ లో టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మునెప్ప, టీడీపీ నాయకులు మల్దకల్ కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందరరేగా టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలపై ఆయన ఫోటో ముద్రించుకొని రైతులను అగౌర పరిస్తే, కూటమి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నిర?యం రైతులు తల ఎత్తుకొనేలా చేసిందని తెలిపారు. పెద్దకడబూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న రైతులకు 13 వేలు పైచిలుకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చాయని, వీటిని ఈ నెల 9వ తారీఖు వరకు ఆయా గ్రామాల వీఆర్వోలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంపిణీ చేస్తారన్నారు. రైతులు వీఆర్వోలకు సహకారించి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పొందాలని పిలుపునిచ్చారు. ఈ



పెద్దకడబూరులో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు

కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, కోసిగి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు బొగ్గుల తిక్కన్న, ఆర్ఐ జెర్మియా, సీనియర్ అసిస్టెంట్ ఆదాం, వీఆర్వోలు నరసప్ప, వీరారెడ్డి, నారాయణ రెడ్డి, సంజీవరావు, గురురాజ రావు, కృష్ణమూర్తి, విక్రమ్ రెడ్డి, ఆంజనేయులు, సురేష్, పాల్గొన్నారు.



పీకలబెట్టలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం. కంబళదిన్నెలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు. హెచ్ మురవణిలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు. కల్లుకుంటలో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం



టీడీపీ యువనేత ఇంద్రసేనారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## టీడీపీ నేత ఇంద్రసేనారెడ్డి రాజకీయంగా ఎదగాలి

**పెద్దకడబూరు(తెలుగోడు), జనవరి 2 :**
టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షులు తిక్కారెడ్డి అనుచరులు టీడీపీ యువనేత బాపురం ఇంద్రసేనారెడ్డి రాజకీయంగా మరింత ఎత్తుకు ఎదిగి ప్రజాసేవకు అంకితం కావాలని టీడీపీ యువ నాయకులు నీలకంఠ రెడ్డి, గుమ్మల రాజేష్ ఆకాంక్షించారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని ఆయన స్వగృహంలో ఇంద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ బాపురం హనుమంతరెడ్డి మనవడుగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఇంద్రసేనారెడ్డి రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించి తాతకు తగ్గ మనవడుగా రాణించాలని, తద్వారా మండల ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్లో ఎస్ఐ నిరంజన్ రెడ్డిని కలిసి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎస్ఐ నిరంజన్ రెడ్డిని సన్మానిస్తున్న టీడీపీ యువ నాయకులు

## ప్రభుత్వం తక్షణమే ఐఆర్ ప్రకటించాలి

ఏపీటీఎఫ్ డిమాండ్

**పెద్దకడబూరు(తెలుగోడు), జనవరి 2 :**
కూటమి ప్రభుత్వం తక్షణమే ఐఆర్ ప్రకటించాలని ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మురళీకృష్ణ వీరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈవో - 1 ఉస్మాన్ బాషా, ఎంఈవో - 2 రామమూర్తి చేతుల మీదుగా ఏపీటీఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఎమ్మార్సీ భవనంలో పని చేసే సిబ్బందికి ఏపీటీఎఫ్ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పక్షాన ఏపీటీఎఫ్ పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు రుక్మందుడు, నరసింహ, రాజేష్ బాబు, గోపాల్, మార్కండేయుడు, రామాంజనేయులు, ప్రవీణ్, శేఖర్ బాబు, హజరత్ వలి, రమేష్, వీరేష్, జాకీర్, వినోద్, శివ తదితరులు పాల్గొన్నారు.



ఏపీటీఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు

# నందమూరి బాలకృష్ణ క్యాలెండర్ ఆవిష్కరణ

జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి ..
ఉరుకుంద మాజీ చైర్మన్ చెన్న బసప్ప..

**కౌతాళం(తెలుగోడు), జనవరి 2 :**
ఎన్.బి.కె ఫ్యాన్స్ అధ్యక్షులు కె అబ్దుల్ రహిమాన్ రూపొందించిన



బాలకృష్ణ వీరాభిమానులు అబ్దుల్ రహమాన్‌ను అభినందించిన పాలకుర్తి దివాకర్ రెడ్డి



నందమూరి బాలకృష్ణ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నందమూరి బాలకృష్ణ 2026 క్యాలెండర్‌ను కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మిగనూరులో పాలకుర్తి తిక్కారెడ్డి గృహంలో జరిగిన కార్యక్రమలో పాలకుర్తి తిక్కారెడ్డి, చెన్న బసప్పకు ఎన్.బి.కె ఫాన్స్ అబ్దుల్ రహమాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. పన్నాగ, స్వామి, చెన్న బసప్ప , దివాకర్ రెడ్డి, కోటేష్ గౌడ్ , సైకిల్ షాప్ నరసింహ, ఉరుకుంద, నందమూరి అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలిపోయిన పత్తి

కౌలు రైతుకు నష్టం ..

**కౌతాళం(తెలుగోడు), జనవరి 2 :**
కౌతాళం ఎన్టీఆర్ నగర్ నివాసం ఉంటున్న వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కార్యకర్త ఎన్టీఆర్ నగర్ బాష ఇంటిలో నిల్వ ఉంచిన పత్తి అగ్నిప్రమాదంలో కాలిపోయింది. పత్తి మార్కెట్ లేనందున బాషా తన ఇంటిలో పత్తిని నిల్వ చేశాడు. గురువారం ప్రమాదావశాత్తు పత్తి కాలిపోయింది. ఎనిమిది క్వింటాళ్ల పత్తి కాలిపోవడంతో రూ. 60,000 నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు. అధికారులు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరాడు. ఆరు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి వేశానని, తీరా పంట చేతికొచ్చాక కాలిపోయి నష్టపోయానని వాపోయాడు.



మంటల్లో కాలిపోయిన పత్తి కౌలు రైతు బాష



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కోసిగి కేజీబీవీ బాలికలు

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కోసిగి కేజీబీవీ బాలికలు

**పెద్దకడబూరు(తెలుగోడు), జనవరి 2 :**
కర్నూలు నగరంలోని బి.క్యాంప్ క్రీడా మైదానంలో బాలికల సబ్ జూనియర్ అండ్ సీనియర్ సెలక్షన్స్ శుక్రవారం జరిగాయి. అందులో కోసిగిలోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం నుంచి ముగ్గురు బాలికలు ఎంపికయ్యారు. కేజీబీవీలో 8వ తరగతి చదువుతున్న శ ృతిహాసిని, 9వ తరగతి చదువుతున్న ఇందు, రుక్సానా ఎంపికయ్యారు. వీరు ఈ నెల 3, 4 తేదీలలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపల్ షబానా తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన బాలికలను, పీఈటీ సుమను ప్రత్యేకంగా అభినందించారు.

## అధికారులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

టిడిపి నాయకులు

**కౌతాళం(తెలుగోడు), జనవరి 2 :**
కౌతాళం ఇంచార్జ్ ఎంపీడీవో గోపాల్, ఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ యోగేశ్వర్‌కు మండల నాయకులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అభివృద్ధి పనులు సత్వరం చేపట్టి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎల్సీ చైర్మన్ టిప్పు సుల్తాన్ , తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ , కౌతాళం సొసైటీ చైర్మన్ వెంకటపతి రాజు , కౌతాళం టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్. రాజానంద్ , తెలుగు యువత నాయకులు సుల్తాన్ సుభాన్, గొట్టయ్య, రేవన్న, దుర్గ దాస్, గురు మరియు తదితరులు పాల్గొన్నారు.





కౌతాళం ఇంచార్జ్ ఎంపీడీవో గోపాల్, పంచాయితీ సెక్రటరీ యోగేశ్వర్‌కు నూతన సంవత్పరం శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

# కొలిచే భక్తుల పాలిట కొంగు బంగారం శ్రీ చౌడేశ్వరి దేవి

## నేడే దేవీ రథోత్సవం..

**పెద్దకడబూరు, జనవరి 2 :**
కొలిచే భక్తుల పాలిట కొంగు బంగారంగా పెద్దకడబూరు మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి వెలుగొందుతున్నారు. నేడు శనివారం శ్రీ చౌడేశ్వరి దేవి రథోత్సవం కన్నుల పండుగగా అత్యంత రమణీయంగా జరుగుతుంది. ఆదివారం చౌడేశ్వరి దేవికి భక్తులు బోనాలను సమర్పిస్తారు. శ్రీ చౌడేశ్వరి దేవి రథోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేకంగా వస్త్రాలంకరణ చేసి ఆకుపూజ, కుంకుమార్చన, బిల్వార్చన, పంచామ ృతాభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి రథాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరిస్తారు. శ్రీ చౌడేశ్వరి దేవి ఉత్సవ మూర్తిని సుందరంగా



గ్రామ సర్పంచ్ పూజారి ఇందిరమ్మ, పూజారి ఈరన్న దంపతులు



హనుమాపురంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు ఉత్సవానికి సిద్ధం చేసిన శ్రీ చౌడేశ్వరి దేవి రథం

అలంకరించిన రథంపై ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత అశేష భక్తవాహిణి నడుమ రథోత్సవం జరుగుతుంది. మరుసటి రోజు గ్రామంలోని భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకొని చౌడేశ్వరి దేవి అనుగ్రహం పొందుతారు.

**భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలి..**
శ్రీ చౌడేశ్వరి దేవి రథోత్సవానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి రథోత్సవాన్ని తిలకించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ సర్పంచ్ పూజారి ఇందిరమ్మ, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న పిలుపునిచ్చారు.



వైద్యాధికారులను సన్మానిస్తున్న సిబ్బంది

## ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరగాలి

### వైద్యాధికారి రాజేష్ కుమార్..

**బద్వేల్(తెలుగోడు), జనవరి 2:**
ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరగాలని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వేల రూపాయలు పోగొట్టుకోవద్దని తొట్టిగారిపల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ సూచించారు. బద్వేల్ మండలం తొట్టిగారిపల్లెలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ గర్భవతి నుండి డెలివరీ వరకు వైద్య సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకుంటారన్నారు. ప్రతి గ్రామంలో వ్యాధులపై సర్వే నిర్వహించి, అవసరం ఉన్నచోట అక్కడక్కడ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, మెరుగైన చికిత్సను అందించడం జరుగుతుందన్నారు. వైద్య అధికారి వినయ్ కుమార్ మాట్లాడుతూ, వైద్యుని సలహా లేనిదే సొంత వైద్యం ప్రమాదకరం అన్నారు. వాతావరణంలో మార్పులు రావటం ,చలి ఎక్కువగా కావడంతో జలుబులు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ కాచి వడకట్టిన నీటినే తాగాలన్నారు. గ్రామంలో వైద్య సిబ్బంది నిరంతరం సర్వే నిర్వహిస్తున్నమన్నారు. పట్టణాలకు పోకుండా వి హెచ్ సి, 104, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులను నిర్వహించి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా వైద్యాధికారులు రాజేష్ కుమార్ ,వినయ్ కుమార్‌కు, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సిహెచ్ఓ చంద్రావతి, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్వోలు, ఏఎన్ఎంలు ఆశాలు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించివారి సేవలను కొనియాడారు.

# తరిగిపోతున్న సహజ సంపద

### పట్టించుకోని జిల్లా, మండల స్థాయి అధికారులు..

**ముద్దనూరు(తెలుగోడు), డిసెంబర్ 2:**
సహజ సంపద భాగమైన కొండగుట్టలను తవ్వి గ్రావెల్ తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. . వివరాల్లోకి వెళితే నెల్లూరు జిల్లా కృష్ణపట్నం, నుండి హుబ్లీకి 67వ జాతీయ రహదారి పునర్నిర్మాణం కొన్ని సంవత్సరాల క్రితం చేశారు. అయితే కొన్ని సంవత్సరాల వరకు సంబంధిత గుత్తేదారుడు దాన్ని పర్యవేక్షించాలని సంబంధిత శాఖ నిబంధనలు ఉంటాయి. అందులో భాగంగానే రెవెన్యూ, పంచాయతీ, అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా గ్రావెల్ తోలుకెళ్తూ 67వ జాతీయ రహదారి ఇరుపక్కల వదిలి వారి మెయింటినెన్స్ అడ్డంకులు రాకుండా చూసుకుంటున్నారని ప్రజలు అంటున్నారు. అయితే రెవిన్యూ అధికారులు మాత్రం విలేకరులు పోయి రెవెన్యూ అధికారులను మీ అనుమతులు ఉన్నాయా అని వివరణ కోరగా మేము ఎవరికీ అనుమతి ఇవ్వలేదని, మా సంబంధిత సిబ్బందిని, ఆ ప్రాంతానికి సాయంత్రం పంపించామని అక్కడ ఎలాంటి వాహనాలు లేవని తెలిపారు.
అయితే జాతీయరహదారికి ఇరుపక్కలా ఉన్న ఎరుపు రంగులో ఉన్న గ్రావెల్ ఎక్కడుంటి వచ్చిందని, తెలుసుకోవాల్సిన బాధ్యత సంబంధిత రెవెన్యూ అధికారులదే కదా. అలాగే శివాలయం సమీపంలో ఉన్న వంకవాగును తవ్వి (కాయనవంక) గుత్తేదారులు, ఆ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు, పది సంవత్సరాలుగా ఇలాంటి సహజ సంపదను తరలిపోతున్న ఏ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రక ృతి సంపద కాపాడవుకోవాల్సిన బాధ్యత అధికారులది,ప్రజా ప్రతినిధిలది. ప్రకృతిని కాపాడుకుని, మన ముందు ఉన్న భావితరాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంటుంది అని కొంతమంది అంటున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.



జమ్మలమడుగు- ముద్దనూరు 67 జాతీయ రహదారి పక్కలో మట్టి తవ్వి టిప్పర్లకు పోస్తున్న హిటాచి



67వ జాతీయ రహదారిలో గ్రావెల్ వదులుతున్న టిప్పర్. శివాలయం పక్కలో ఉన్న కాయనవంకలో తవ్వి పక్కనే బ్రిడ్జి నిర్మిస్తున్న దృశ్యం.



రైతులకు కొత్త పాస్ బుక్ అందజేస్తున్న తహసీల్దార్ సంజీవరెడ్డి

## గుడిపాడులో రెవెన్యూ గ్రామసభ

### రైతులకు కొత్త పట్టా పాస్‌బుక్కుల పంపిణీ తహసిల్దార్ సంజీవరెడ్డి

**దువ్వూరు(తెలుగోడు), జనవరి 2:**
దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రెవిన్యూ గ్రామసభను ఘనంగా నిర్వహించారు. భూ రక్ష పథకంలో భాగంగా రీ-సర్వే మొదటి దశ పూర్తయిన రైతులకు పాత పాస్‌బుక్కులను సేకరించి, కొత్త పట్టా పాస్‌బుక్కులను పంపిణీ చేసే కార్యక్రమానికి ఈ సభ ద్వారా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో భూ రికార్డుల్లోని తప్పులను సరిదిద్ది, రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నూతన పట్టా పాస్‌బుక్కుల వల్ల భూ లావాదేవీలు మరింత పారదర్శకంగా మారుతాయని, భవిష్యత్తులో సరిహద్దు తగాదాలు లేదా ఇతర భూ సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ఆయన రైతులకు వివరించారు.
గ్రామసభకు హాజరైన రైతులు రీ-సర్వే సమయంలో ఎదురైన ఇబ్బందులను, తమ భూములకు సంబంధించిన వివిధ సమస్యలను అధికారుల ద ృష్టికి తీసుకువచ్చారు. వీటిపై స్పందించిన తహసీల్దార్, అర్హులైన ప్రతి రైతు సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగేశనివారం గుడిపాడు గ్రామంలో కూడా రెవెన్యూ గ్రామసభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జాన్సన్, టీడీపీ నాయకులు గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, వీఆర్వో పజిల్ ఆలీ, గ్రామ సర్వేయర్ మరియు రైతులు పాల్గొన్నారు.



వైద్యాధికారులను సన్మానిస్తున్న సిబ్బంది

## యువతి పెళ్లికి నిత్యావసర సరుకులు అందజేత

**అనంతపురం రూరల్(తెలుగోడు), జనవరి 2:**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ శ్రీమతి. డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఆధ్వర్యంలో ముస్లిం యువతి పెళ్లికి నిత్యావసర సరుకులను అందించారు. నగర శివారులోని ఓ పేద కుటుంబానికి చెందిన ముస్లిం యువతీకి వివాహం నిశ్చయమైంది. వారి ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో నిర్మలమురళి పుట్టినిల్లు ఆశ్రమంలో వివాహానికి సరిపడా 25 రకాల నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ పెళ్లి అనేది ఒక మంచి కార్యమని, మంచి కార్యాలకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. ప్రతి ఒక్కరూ అవసరంలోను, ఆపదలోన ఉన్నవారికి సేవ చేయాలన్నారు. జీవన విధానంలో సేవా గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీజే 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### రాష్ట్ర షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ వి.ఎస్ ముక్తియార్..

**ప్రొద్దుటూరు(తెలుగోడు), జనవరి 2:**
పట్టణంలోని హ్యాపీ కళ్యాణ మండపంలో శుక్రవారం ఎంపీజే 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ వి.ఎస్ ముక్తియార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకిర్ అహ్మద్, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం పాల్గొన్నారు. ఈ సందరరేగా ముక్తియార్ మాట్లాడుతూ ఎంపీజే ప్రజాసేవ పరమావధిగా పనిచేస్తుందని, 30 లక్షల సేకులు ఈ రాష్ట్రంలో ఉన్నారని వారికి ఏం మేలు చేయాలో ఎంపీజే ప్రణాళిక రూపొందిస్తే తాను ముఖ్యమంత్రికి నివేదిస్తానన్నారు. బేపారి జాకీర్ మాట్లాడుతూ శాంతి న్యాయం చెప్పే సంస్థ ఎంపీజే అని, సమాజంలో జరిగే అన్యాయాలపై పోరాటం చేస్తుందన్నారు. ఎంపీజే 12 నెలల క్యాలెండర్ ప్రకారం 12 సూత్రాలను, లక్ష్యాలను ఆమోదించిందన్నారు. పంచాయితీల నుండి పార్లమెంట్ వరకు రాజ్యాంగ పునాదులపై సమాజ పునర్నిర్మాణమే యంపీజే లక్ష్యంమన్నారు. దేశ, సమాజ నిర్మాణానికి పటిష్టమైన సూత్రాలను,రూపొందించడం, సమాజంలో స్త్రీలకు సరైన న్యాయబద్ధమైన స్థానం కల్పించడమే ద్యేయంగా పనిచేస్తామని వివరించారు. వివిధ మతవర్గాల మధ్య సోదరభావం నెలకొల్పడం, శాంతి భద్రతలను కాపాడుటకు నిరంతరం క ృషి చేస్తుందన్నారు. మానవ హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కొరకు ప్రభుత్వంపై నిరంతరం వత్తిడి తెస్తుందన్నారు. విద్య అందరికీ ఉచితంగా దక్కేలా, అందులో నైతిక విలువలు పెంపొందించేందుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తుందన్నారు. మత, భాష, సాంస్క ృతిక వర్గాల హక్కుల పరిరక్షణ కొరకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. జైలులో మంచి ప్రవర్తన కలిగి జరిమానాలు కట్టలేని నిరుపేద ఖైదీలను విడుదల చేయిస్తుందన్నారు. సామాజిక హెచ్చుతగ్గులు, ఆర్థిక దౌర్జన్యాలు, పీడితులకు అండగా, అన్యాయాలను అరికట్టెందుకు నిరంతర కృషి చేస్తుందన్నారు. మతోన్మాద, ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకిస్తూ బీదరికం, అనారోగ్యం, అజ్ఞానాలను నిర్మూలించేందుకు క ృషి చేస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, న్యాయవ్యవస్థ సరళంగానూ, చవకగాను అందరికీ అందే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తెస్తుందన్నారు. ప్రభుత్వం, పాలనా యంత్రాంగాలను వాటి బాధ్యతల పట్ల జాగ ృతపరచడం చేస్తుందాన్నరు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాయలసీమ ఇన్చార్జి అయూబ్ ఖాన్, జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, పట్టణాధ్యక్షుడు హుస్సేన్, భాష, కార్యదర్శి రఫీ, బేపారి ఆరిఫ్, ఖలీల్ బాషా పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీజే ప్రతినిధులు



కందుల హేమలతకు నియామకపు ఉత్తరుడు అందజేస్తున్న పట్టణ కమిటీ అధ్యక్షులు వెంకప్ప

## బిజెపి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా కందుల హేమలత

**గుత్తి(తెలుగోడు), జనవరి 2 :**
భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా విభాగం గుత్తి పట్టణ అధ్యక్షురాలుగా కందుల హేమలతను నియమిస్తూ జిల్లా కార్యవర్గం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు వెంకప్ప ఆధ్వర్యంలో ఆమెకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలుగా నియమించినందుకు జిల్లా నాయకత్వానికి, గుత్తి మండల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరడానికి బాధ్యతాయుతంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పోలీసు అధికారులకు ఫిర్యాదు చేస్తున్న వైసిపి నాయకులు

## ఫ్లెక్సీల ధ్వంసంపై వైసీపీ నాయకుల ఫిర్యాదు

**గుత్తి(తెలుగోడు), జనవరి 2 :**
డిసెంబర్ 31వ తారీఖు అర్ధరాత్రి గుత్తి ఆర్ఎస్ పాత కోపరేటివ్ బ్యాంకు వద్ద వైయస్ఆర్సీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీనిపై పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి మాజీ కన్వీనర్ హుసేన్ పీరా ఆధ్వర్యంలో గుత్తి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. 31వ తేదీ గుత్తి ఆర్ఎస్ ఏడవ వార్డులో ఫ్లెక్సీ, బసనేపల్లి గ్రామంలో వైయస్ఆర్సీపీ జండా కట్టను ధ్వంసం చేసిన ఘటనలపై పోలీసు అధికారులు విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ సెక్రటరీ సివి రంగారెడ్డి, జిల్లా నాయకులు రంగస్వామి, మున్సిపల్ కౌన్సిలర్లు ,వాల్మీకి శివా వరదరాజులు ,నరేష్, రామంజి, మున్సిపల్ వింగ్ టౌన్ ప్రెసిడెంట్ షఫీ, ఎస్సీ సెల్ టౌన్ కన్వీనర్ మల్లికార్జున , ప్రచార టౌన్ కమిటీ ప్రెసిడెంట్ అబ్దుల్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ తపెలా మురళి, బళ్లారి హరినాథ్ రెడ్డి , మున్సిపల్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్, భాస్కర్ బాబు, మురళి, ఆచారి , బాసినేపల్లి చంద్రశేఖర్, రెడ్డి రామాంజనేయులు, పూల మస్తాన్ , జయరాం, చిన్నబాబు, రవితేజ, పూల మహమ్మద్ పాల్గొన్నారు.

## ఖాజా గరీబ్ నమాజ్ చిస్తి ప్రసాదం పంపిణీ

**యాడికి(తెలుగోడు) జనవరి 2:**
యాడికి మండల కేంద్రంలోని జామియా మసీదులో శుక్రవారం అజ్మీర్ ఖాజా గరీబున్ నవాజ్ స్వామివారి చిస్తీ( ఉరుసు) సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, ప్రత్యేక చదివింపులు నిర్వహించారు. అనంతరం జమాత్, జామియా మసీద్ కమిటీ, మత గురువులు ఆధ్వర్యంలో జమాత్ అందరికీ ఖాజా గరీబున్ నవాజ్ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### గుండ్లపల్లిలో "ప్రజాదర్బార్". ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి పయ్యావుల కేశవ్..

**బెళుగుప్ప(తెలుగోడు) జనవరి 2 :**
బెళుగుప్ప మండలం గుండ్లపల్లి గ్రామంలోని మంజునాథ కల్యాణ మండపంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు. ప్రజా దర్బార్ లో ప్రజల నుంచి 72 అర్జీలను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. వాటన్నింటినీ సంబంధిత అధికారుల ద్వారా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమకూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసిందన్నారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ద ృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివ ృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ సందరరేగా మంత్రివర్యులు నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగిందని, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, తహసిల్దార్ అనిల్ కుమార్, రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్, ఎంపీపీ పెద్దన్న, టిడిపి అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరసాపురం ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, వెంకటాద్రి పల్లి సునీల్, ఇతర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



గుండ్లపల్లిలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి పర్యావల కేశవ్



గుండ్లపల్లిలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరిస్తున్న మంత్రి పర్యావల కేశవ్ ప్రక్కన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.



జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏపీ రైతు సంఘం నాయకులు

## సుబ్బరాయ సాగర్‌కు నీరు ఇవ్వండి

### ఏపీ రైతు సంఘం డిమాండ్ ..

**ఆత్మకూరు(తెలుగోడు), జనవరి 2 :**
పుట్లూరు మండలం సుబ్బరాయ సాగర్‌కు సాగునీరు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి చిరుతల మల్లికార్జున శుక్రవారం జాయింట్ కలెక్టర్ ని కలసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలోని సింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం లోని సుబ్బరాయసాగర్ ప్రాజెక్టు సాగునీరు విడుదల చేసి మండలం లోని కోమటికుంట్ల పుట్లూరు గరుగుచింతరపల్లి బొప్పేపల్లి గ్రామాలలో ఉన్న చెరువులకు సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం సనప గ్రామానికి చెందిన కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు వీటీ రామాంజనేయులు, రైతు సంఘం పుట్లూరు మండల కార్యదర్శి గోపాలకృష్ణ, పూలరంగుడు సంజీవ రాయుడు, రామాంజి గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తోపుదుర్తిలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభ శిలాఫలకం ధ్వంసం

**ఆత్మకూరు(తెలుగోడు), జనవరి 2 :**
మండల పరిధిలోని తోపుదుర్తి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభ శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. శుక్రవారం విద్యుత్ సిబ్బంది మీటర్ రీడింగ్‌కు వెళ్లిన సమయంలో శిలాఫలకం ధ్వంసమైన విషయాన్ని గమనించారు. డిసెంబర్ 3వ తేదీన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తోపుదుర్తిలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేయడం చర్చనీయాంశంగా మారింది.




తోపుదుర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ భవనాల ప్రారంభ శిలాఫలకాలు ధ్వంసమైన దృశ్యాలు

## కరెంటోళ్ళ జన బాట కార్యక్రమం

**అమరాపురం(తెలుగోడు)జనవరి 2**

అమరాపురంలో శుక్రవారం మండల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కరెంటటోళ్ళ జన బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా పట్టణంలో ప్రతి వాడవాడను పరిశీలించడంతో పాటు ప్రజల నుండి విద్యుత్తు సౌకర్యం మరియు సమస్యల పట్ల వినతులను స్వీకరించడం నిర్వహించారు. ముఖ్యంగా చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చూపుతూ మరియు స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి విద్యుత్ తమ సిబ్బందితో పర్యటించినట్లు ఏఈ సిద్దేశ్వర తెలిపారు. ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ప్రజలు విద్యుత్ సమస్యలను తెలియజేయడానికి వీలు ఉంటుందని ప్రజలు పేర్కొన్నారు.ముఖ్యంగా ప్రతి ఇంటికివెళ్లి వినియోగదారుల యొక్క సమస్యలను తెలుసుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు విద్యుత్ ఏ.ఈ. సిద్దేశ్వర పేర్కొన్నారు. ట్రీ కటింగ్ , లైన్లో ఉన్న సమస్యలను సిబ్బంది ద్వారా సమస్య పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు రత్నమ్మ నరసింహమూర్తి, లైన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్, ఎల్. ఎం. వెంకటరమణ, ఏ ఎల్ ఎం జై కుమార్, పురుషోత్తం, రాము తదితర సిబ్బంది పాల్గొన్నారు.


విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి ఇంటింటికి వెళ్తున్న విద్యుత్ అధికారులు


విద్యుత్ సిబ్బందితో కలిసి ఇంటింటా విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకుంటున్న నాయకులు

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

*సర్పంచ్ సుజాత రామన్న..*
*మాజీ ఎంపీపీ బసవరాజు..*

**అగళి(తెలుగోడు) జనవరి 2 :**
మడకశిరకు రెవెన్యూ డివిజన్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, చిత్రపటాలకు శుక్రవారం మండల పరిధిలోని ఆలూడి గ్రామ సచివాలయం లో స్థానిక నాయకులు సర్పంచ్ సుజాత రామన్న,మాజీ ఎంపీపీ బసవరాజు ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అదేవిధంగా విద్యా శాఖ మంత్రి నారాలోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మడకశిర డివిజన్ సాధించదానికి కృషి చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పీ బసవరాజు,మాజీ డీలర్ నరసింహప్ప,మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు మాస్టర్ నరసింహప్ప,యూనిట్ ఇంచార్జీ నరసింహప్ప, ఆర్మీఉమేష్,ఈశ్వర్,గిరీష్,కొమరేపల్లి సర్పంచ్ రామన్న, చిక్కాప్పయ్య,డైరీ నరసింహరాజు మెంబర్ కృష? తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

## ముదిగుబ్బలో మురికి కాలువ పనులు అస్తవ్యస్తం

*ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిలిచిన మురుగునీరు..*
*దుర్గంధంతో అల్లాడుతున్న ప్రజలు..*
*స్పందించిన ఎంపీడీవో, ప్రజాప్రతినిధులు ..*
*సమస్య త్వరితగతిన పరిష్కారానికి హామీ ..*

**ముదిగుబ్బ(తెలుగోడు) జనవరి 2:**
ముదిగుబ్బ గ్రామంలో ప్రధాన రహదారి ఇరువైపులా చేపడుతున్న మురికి కాలువల నిర్మాణ పనులు నెలల తరబడి కొనసాగుతుండటంతో గ్రామ నడిబొడ్డున తీవ్ర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా పలు వీధుల నుంచి వచ్చే మురుగు నీరు సరైన దారి లేక ప్రధాన రహదారిలోనే నిలిచిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ముదిగుబ్బ నడిబొడ్డున ఎన్టీఆర్ సర్కిల్లో మురుగు నీరు ముందుకు సాగక అక్కడే నిల్వ కావడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. దీంతో రోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు, చుట్టుపక్కల వ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యపై ఇటీవల స్థానిక మీడియా ద్వారా వార్తా కథనాలు వెలువడడంతో సంబంధిత అధికారులు స్పందించారు. ఎంపీడీవో శకుంతల, టీడీపీ మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్ ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. మురికి నీరు నిలిచిపోయిన ప్రాంతాలను పరిశీలించి, ప్రజల నుంచి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి చంద్రాయుడు గుత్తేదారులను అక్కడికే చేరుకొని సమస్య పరిష్కారానికి ప్రయత్నాలను వివరించారు. ఈ సందరరేగా కాలువల పనులను వేగవంతం చేసి, నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా అక్కడ ఉన్న తాగునీటి పైప్‌లైన్లకు ఎలాంటి నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్ ప్రసాద్ గుత్తేదారులకు సూచనలు చేశారు. మురికి కాలువల పనుల సమయంలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందరరేగా గుత్తేదారు మాట్లాడుతూ 24 గంటల్లో పనులను ప్రారంభించి, వారంలోపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టడంతో స్థానికులు కొంత ఊరట చెందుతున్నారు. అయినప్పటికీ, చెప్పిన గడువులో పనులు పూర్తిచేసి సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.


మురికినీటి సమస్యను ఎంపీడీవోకు వివరిస్తున్న తుమ్మల మనోహర్




కాకి పంచాయతీలో నాయకుల చిత్రపటాలకు పాలభిషేకం చేస్తున్న నాయకులు. జనసేన నాయకులతో కలిసి నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు. హులికుంటలో నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

## మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం..

**రోళ్ల(తెలుగోడు) జనవరి 2:**
మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో శుక్రవారం మడకశిర రెవెన్యూ డివిజన్ మంజూరు చేసి ప్రారంబించడం హర్షించదగ్గ విషయమని మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న, ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామక్రిష? పేర్కొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు,రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్,మడకశిర శాసనసభ్యులు శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చెర్మన్ బి.యస్ గురుమూర్తి కుంచిటిగా వక్కలిగా రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం

## మడకశిర రెవిన్యూ డివిజన్ ఏర్పాటు పట్ల హర్షం

పాండురంగప్ప,సింగల్ విండో అధ్యక్షులు దాసరెడ్డి,తెదేపా మండల కన్వీనర్ జి,కె ఈరన్న ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామకృష? తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రేగౌడు, సింగల్ విండో డైరెక్టర్ భరత్,తెదేపా బి సి సెల్ మండల అధ్యక్షులు దాసప్పపాళ్యం నాగరాజు క్లస్టర్ ఇంచార్జ్ కొత్తపాళ్యం, మంజునాథ్ యూనిట్ ఇంచార్జ్ హేమంత్ కుమార్,మీ సేవా వెంకటేష్ నియోజకవర్గ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు క్రిష?మూర్తి టి ఎన్ టి యూ సి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉమేష్ పంచాయితీ అధ్యక్షులు నాగేంద్ర, దొడ్డరప్ప నారాయణప్ప, పంచాయితీ ప్రధాన కార్యదర్శి బిళియన్న తదితర నాయుకులు పాల్గొన్నారు. కాకి పంచాయతీ నుంచి మాజీ ఎంపీపీ నాగరాజు టిఎన్టియుసి ఉపాధ్యక్షులు సీఎన్ మూర్తి ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కాంతరాజు కిరణ్ కుమార్ కాకి పంచాయతీ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రోళ్లలో నేతల చిత్రపటాలకు పాలభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు




గుడ్డుగురికిలో పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు. ఎం. రాయపురంలో చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్నా నాయకులు. హొట్టేబెట్టాలో చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్నా నాయకులు

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

**పార్లమెంటరీ పార్టీ జనరల్ సెక్రెటరీ బి శ్రీనివాస్..**
**మాజీ సర్పంచ్ నందరాజనపల్లి నింగన్న..**

**అగళి(తెలుగోడు), జనవరి 2 :**
మండలం పరిధిలోని ఇరిగేపల్లి గ్రామ సచివాలయం వద్ద ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాలతో శుక్రవారం హిందూపురం పార్లమెంటరీ జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత రాజు, మాజీ సర్పంచ్ నందరాజనపల్లి నింగన్న, మాజీ ఎంపీపీ మల్లేష్, యువ నాయకుడు మంజు చరణ్ స్థానిక నాయకులతో కలసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం


చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న స్థానిక టిడిపి నాయకులు


చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న స్థానిక టిడిపి నాయకులు

చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు గతంలో మడకశిర పర్యటనలో భాగంగా సుదూర ప్రాంతంలో ఉన్న పెనుగొండ ఆర్డిఓ కార్యాలయానికి వెళ్ళడానికి రావడానికి మడకశిర ప్రాంత ప్రజల కష్టాలను గమనించి టిడిపి ప్రభుత్వం అధికారం మడకశిరకు రెవెన్యూ డివిజన్ మంజూరు చేస్తానని ఆనాడు హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటకు కట్టుబడి మడకశిరకు రెవిన్యూ డివిజన్ మంజూరు చేసారు.గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా ప్రారంభించిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ మంజన్న, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్,సచివాలయ సిబ్బంది, పంచాయతీ కమిటీ అధ్యక్షుడు రెడ్డి, పంచాయతీ తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, పంచాయతీ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు


విద్యుత్ అధికారులతో మాట్లాడుతున్న నాయకులు ప్రజలు

## కరెంటోళ్ల జనబాట

*విద్యుత్ శాఖ ఏడి రఘు ..*

**అగళి(తెలుగోడు) జనవరి 2:**
గ్రామాల్లోవిద్యుత్ సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వము"కరెంటోళ్ల జనబాట" కార్యక్రమాన్ని తీసుకువచ్చారని మండల విద్యుత్ శాఖ ఏడి రఘు పేర్కొన్నారు.కరెంటోళ్ల జనబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అగళి మండలం పరిధిలోని కోడి పల్లి పంచాయతీలోని కోడిపల్లి ముక్కడంపల్లి జంగమరపల్లి దాసేగౌడనపల్లి పూలపల్లి గ్రామాలకు విద్యుత్ శాఖ ఏడి రఘు తన సిబ్బందితో తరలి వెళ్లారు.అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని విద్యుత్ సరఫరా లో సమస్యలను పరిష్కరించి,నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వము ప్రతి మంగళవారం,శుక్రవారం ఎంపిక చేసిన గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులు పరిశీలిస్తామని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.ముఖ్యంగా 11 కేవీ, ఎల్ టి లైన్ లో వ్యవసాయ విద్యుత్తు లైన్ల పరిశీలన, క్రిందకు వేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల గుర్తింపు, తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిమ్మెల ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, కోడిపల్లి పంచాయతీ ప్రజలు నాయకులు వివిధ రకాల విద్యుత్ సమస్యలను అధికారులు దృష్టికి రావడంతో వాటిని ఆన్లైన్లో నమోదు చేసి పంపినట్లు ఏడి రఘు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కే ఎన్ రమేష్, నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, రైతులు విద్యుత్ శాఖ ఏడి రఘు తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది సీనియర్ లైన్మెన్ లు చంద్రప్ప, ఉమాపతి, జేఎల్ఎం డి తిప్పేస్వామి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.


గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఏడి రఘు

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

**అమరాపురం(తెలుగోడు), జనవరి 2:**
మండల పరిధిలో తమడేపల్లి, హేమావతి, వలస, గ్రామ సచివాలయాల వద్ద సూపర్ సిక్స్ హామీలు అమలుతో పాలాభిషేకాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలకు అందించిందని అలాగే మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో అభివృద్ధితోపాటు ముఖ్యంగా ఆర్డిఓ కార్యాలయాన్ని మడకశిరకు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో


తమ్ముడే పల్లిలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న సీనియర్ నాయకుడు ఎన్. సిద్దేశ్వర


తమడేపల్లిలో నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న మండల కన్వీనర్ కృష్ణమూర్తి

మండల కన్వీనర్ కృష్ణమూర్తి మండల, ప్రధాన కార్యదర్శి నాగరాజు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, వలస పంచాయతీ కన్వీనర్ బి.ఎస్. నాగరాజు, మాజీ సర్పంచ్ శివ రుద్రప్ప, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ , హేమవతి మాజీ సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీ ఓంకార స్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, తమడేపల్లి చెరువు సంఘం అధ్యక్షుడు నరసింహమూర్తి మంజునాథ్ , ఎన్ .సిద్దేశ్వర దేవగానపల్లి హనుమంతరాయ మాజీ ఎంపిటిసి లింగరాజు రామాంజనేయులు శివలింగప్ప యాదవ్ తదితరులు తమడేపల్లి హేమావతి వలస గ్రామ సచివాలయాల వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.



హేమావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నమాజీ సర్పంచ్ కుమారస్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప ఎంపీటీసీ ఓంకార స్వామి. వలస సచివాలయం వద్ద పాలాభిషేకం చేస్తున్న వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ పంచాయతీ కన్వీనర్ బివిస్ నాగరాజు

## బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా బి.లింగప్ప

**కౌతాళం(తెలుగోడు), జనవరి 2 :**
మండల కేంద్రంలోని అక్కమ్మ తోటలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా బి.లింగప్ప ఎన్నికైన సందర్భంగాబిజెపి కర్నూల్ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ, బిజెపి కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ విజయ్, బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు రమేష్ బిజెపి నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లింగప్ప మాట్లాడుతూ నాకు జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.



# ట్రైగర్ ష్రాఫ్‌తో జతకట్టనున్న కృతిశెట్టి

అందాల తార కృతి శెట్టి.. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుందా? అంటే అవుననే అంటున్నాయి సినీ వర్గాలు. హిందీ యాక్షన్ హీరో టైగర్ ష్రాఫ్‌తో దర్శకుడు మిలాప్ జవేరి ఓ చిత్రం కోసం చేతులు కలిపినట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా కృతి శెట్టిని ఎంపిక చేసిందట చిత్రబృందం. 'ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ దీన్ని భారీ బ్జడెట్‌తో రూపొందించాలని నిర్ణయించుకుంది. జనవరిలో ముంబయిలో చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ సినిమాలో టైగర్ సరసన నటించడానికి కృతి ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఇదే ఆమెకు తొలి హిందీ చిత్రం కావడం విశేషం. యాక్షన్ థ్రిల్లర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. త్వరలో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ'ని కృతి సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఆమె నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ', 'వా వాతియార్' విడుదలకు సిద్ధంగా ఉన్నాయి.

# కొత్త సినిమా కోసం స్టైలిష్‌గా పవన్



కొన్నేళ్ల కిందటే ఖరారైన పవన్ కల్యాణ్ - సురేందర్ రెడ్డి కలయికలో సినిమాని పట్టాలెక్కించేందుకు రంగం సిద్ధమైంది. నిర్మాత రామ్ తాళ్లూరి కొత్త ఏడాది ప్రారంభం సందర్భంగా ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించారు. ఇదివరకు ఒప్పుకున్న సినిమాల్ని ఒకొక్కటిగా పూర్తి చేసుకుంటూ వస్తున్నారు పవన్‌కల్యాణ్. ప్రస్తుతం ఆయన చేతిలో ఉన్న 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఈ ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక తదుపరి ఆయన చేయనున్నది... సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించనున్న సినిమానే అని స్పష్టమైంది. తన కలల ప్రాజెక్ట్ ఇదని, పవన్‌కల్యాణ్ పేరు పెట్టిన తమ నిర్మాణ సంస్థ జైత్రరామ మూవీస్‌పై ఈ చిత్రం రూపొందుతుందని తెలిపారు రామ్ తాళ్లూరి. వక్కంతం వంశీ రచనలో ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనులు సాగుతున్నట్టు తెలుస్తోంది.

కొత్త ఏడాదిని పురస్కరించుకుని 'ఉస్తాద్ భగత్‌సింగ్' కొత్త లుక్‌ని విడుదల చేసింది ఆ చిత్రబృందం. అందులో పవన్‌కల్యాణ్ ఒక చేత్తో టేప్ రికార్డర్, మరో చేత్తో గన్ పట్టుకుని స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. హరీశ్‌శంకర్ దర్శకత్వంలో, మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది..............................................................................

# విశ్వక్‌సేన కొత్తమూవీ లెగసీ

టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మరో విలక్షణమైన కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'లెగసీ'. ప్యూర్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పాలిటిక్స్ ఈజ్ పర్సనల్ అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వచ్చిన ఈ టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. టీజర్ ప్రారంభం నుండి ముగింపు వరకు చాలా ఇంటెన్స్‌గా సాగింది. ముఖ్యంగా విశ్వక్ సేన్ చెప్పిన డైలాగులు పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి: రాజకీయమంటే పులిమీద సవారీ లాంటిదంటారు.. ఆ పులి మీద నాయకుడు ఒక్కడే కూర్చోవాలా? ఆ కుటుంబం మొత్తం కూర్చోవాలా?దిస్ ఈజ్ యాన్ ఇంటర్నల్ వార్ ఫర్ రియల్ లెగసీ ఈ డైలాగ్స్ చూస్తుంటే, అధికారం కోసం ఒకే కుటుంబంలో జరిగే అంతర్గత పోరు, వారసత్వ రాజకీయాల చుట్టూ ఈ కథ తిరుగుతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విశ్వక్ సేన్ ఈ సినిమాలో ఒక సీరియస్ పొలిటీషియన్ పాత్రలో కనిపిస్తుండటం విశేషం. ఈ చిత్రానికి సాయికిరణ్ రెడ్డి దైడా దర్శకత్వం వహిస్తున్నారు. భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ సినిమాలో ఏక్తా రాథోడ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. రావు రమేశ్, సచిన్ ఖేద్కర్, మురళీ మోహన్, కేకే మేనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కలాహి మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమటి, సాయికిరణ్ రెడ్డి దైడా నిర్మిస్తున్నారు.






# సంయుక్త మీనన్..ది బ్లాక్ గోల్డ్

ది బ్లాక్ గోల్డ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది సంయుక్తా మేనన్. ఇది ఆమె చేస్తున్న తొలి నాయికా ప్రాధాన్య చిత్రం. యోగేశ్ కేఎంసీ తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా నిర్మిస్తున్నారు. మురళీ శర్మ, రావు రమేశ్, నాజర్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ విషయాన్ని కొత్త ఏడాది సందర్భంగా గురువారం ప్రకటించారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. 'ఊహించని మలుపులతో సాగే సరికొత్త కథతో.. అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా అందర్నీ అలరించేలా ఉండనుంది. సంయుక్త దీంట్లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే 75శాతం చిత్రీకరణ పూర్తయింది. మరో 15రోజుల చిత్రీకరణెళి మిగిలి ఉంది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: సామ్ సీఎస్, ఛాయాగ్రహణం: ఎ వసంత్.

# మన శంకరవర ప్రసాద్ ట్రైలర్ 4న విడుదల

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మన శంకరవరప్రసాద్ గారు' ట్రైలర్ అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 4న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.





Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.